www.suryaa.com
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 28 జూన్ 2024



# సినీ సర్కార్

## ఏపీలో సినీ అధినేతల ప్రభుత్వం









# సినీ సర్కార్?

## ఏపీ లో సినీ అధినేతల ప్రభుత్వం



**ఆంధ్రప్రదేశ్?.. తాజా ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తించిన రాష్ట్రం. ఎన్నికల ఫలితాల తర్వాత తెలుగుదేశం కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి అధ్యక్షుడిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు.. ఆయనకు తోడుగా జనసేనాని పవన్? కళ్యాణ్?. కూటమిలో వీరిద్దరే కీలకం. ఎట్టకేలకు ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకతను ఒడిసిపట్టుకున్నారు. చరిత్రలో లేని విధంగా అధికారంలో ఉన్న పార్టీకి ప్రతిపక్ష హెూదా కూడా దక్కకుండా విజయదుంధుబి మోగించారు. ఈ రెండు పార్టీల మధ్య ఒకే భావసారూప్యత ఉన్నది. అదే సినిమా ప్రపంచం. ఎందుకంటే తెలుగుదేశం పార్టీని స్థాపించింది సినీ ఇండస్ట్రీ పెద్దగా భావించే నందమూరి తారకరామారావు ఒకరైతే.. జనసేనను స్థాపించింది ఇప్పుడు సినీలోకం అగ్రతారగా చూసే కొణిదెల పవన్? కళ్యాణ్?. ఎన్టీఆర్? స్థాపించిన తెలుగుదేశం తరపున చంద్రబాబు ముఖ్యమంత్రిగా.. జనసేన అధిపతి పవన్? కళ్యాణ్? ఉప ముఖ్యమంత్రి హెూదాలు ఏపీ పీఠంపై ఆసీనులయ్యారు.**

రాజకీయాల్లో రాణించిన సినీ ప్రముఖులు అంటే ముందుగా గుర్తుకొచ్చే పేరు నందమూరి తారక రామారావు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి సంచలనం సృష్టించారు ఎన్టీఆర్. ముఖ్యమంత్రిగా ఎన్నో గొప్ప పనులు చేసి ప్రజల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్నారు. ఎన్టీఆర్ తరువాత ఆ స్థాయిలో సత్తా చాటిన సినీ ప్రముఖులు లేరనే చెప్పాలి. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు అయిన వారు ఉన్నారు కానీ.. సొంతంగా పార్టీని స్థాపించి, ఒడిదుడుకులను తట్టుకొని నిలబడి.. ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగినవారు లేరు. అయితే మిగతా వారితో పోలిస్తే.. ఎన్టీఆర్ స్థాయిలో కాకపోయినా.. మెచ్చుకోదగ్గ రాజకీయ ప్రయాణం చేస్తున్న వ్యక్తిగా పవన్ కళ్యాణ్ పేరు చెప్పుకోవచ్చు.

### సినీ కెరీర్? ఉండగానే..!

సాధారణంగా సినీ ప్రముఖులు రిటైర్ మెంట్ వయసులో రాజకీయాల్లోకి వస్తుంటారు. కానీ పవన్ కళ్యాణ్ మాత్రం తన సినీ కెరీర్ పీక్ లో ఉన్నప్పుడు పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. 2014లో జనసేన పార్టీని స్థాపించిన పవన్.. ఆ



ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నారు. నూతన రాష్ట్రానికి అనుభవమున్న నాయకుడు అవసరమని భావించిన ఆయన.. ఏమీ ఆశించకుండా చంద్రబాబుకి తన పూర్తి మద్దతు తెలిపారు. అలా చేయడాన్ని కొందరు తప్పుబట్టినా.. పవన్ మాత్రం వెనకడుగు వేయలేదు. తాను ప్రజలకు మంచి చేయడం కోసం పార్టీని స్థాపించానని, ఆ దిశగానే తన అడుగులు ఉంటాయని, తప్పు చేస్తే ఎవరినైనా ప్రశ్నిస్తానని చెప్పారు. చెప్పినట్టుగానే.. నిర్మొహమాటంగా తన వాళ్ళని కూడా ప్రశ్నించారు. అందుకే నేటి రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా నిలిచారు.

2014 లో చంద్రబాబుకి మద్దతు తెలిపిన పవన్.. 2019లో చంద్రబాబుని వ్యతిరేకిస్తూ ఎన్నికల బరిలో నిలిచారు. అప్పుడూ పవన్ కళ్యాణ్ తీరుని కొందరు తప్పుబట్టారు. నిలకడలేని రాజకీయాలని విమర్శించారు. కానీ పవన్ మాత్రం తాను నమ్మిన దారిలోనే పయనించారు. 2019 ఎన్నికల్లో పోటీ చేసిన రెండు చోట్లా ఎమ్మెల్యేగా ఓడిపోయినా నిరాశచెందలేదు. పవన్ కళ్యాణ్ స్థానంలో వేరొకరు ఉన్నట్లయితే.. రాజకీయాలు పూర్తిగా వది లేసి, మళ్ళీ సినిమాల్లోకి వెళ్ళిపోయేవారు. కానీ పవన్ అలా చేయలేదు. ఎన్నో అవమానాలను తట్టుకొని నిలబడ్డారు.

“మన లక్ష్యం గొప్పదైతే సరిపోదు.. దానిని నెరవేర్చుకోవాలంటే నిజాయితీగా ప్రయత్నించాలి, సహనంతో ఎదురు చూడాలి. ఆ నిజాయితీ, సహనం పవన్ కళ్యాణ్‌లో ఉన్నాయి కాబట్టే.. నేడు బలమైన రాజకీయ శక్తిగా ఎదిగారు. అలాగే ఆయనలో ముందుచూపు కూడా ఉంది. అందుకే సరైన సమయంలో, సరైన నిర్ణయం తీసుకొని.. రాష్ట్ర రాజకీయాలనే మార్చేశారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమికి శ్రీకారం చుట్టి.. ఐదేళ్లుగా అరాచక పాలనలో బందీ అయిన రాష్ట్రానికి విముక్తిని కలిగించారు. నిజానికి 2024 ఎన్నికల్లో మళ్ళీ చంద్రబాబుతో కలిసి పవన్ పోటీ చేయడాన్ని ఎందరో తప్పుబట్టారు. ప్రత్యర్థి పార్టీ నుంచి విమర్శలే కాదు.. సొంత వాళ్ళ నుంచి మాటలు కూడా పడ్డారు. 21 ఎమ్మెల్యే, 2 ఎంపీ సీట్ల కోసం ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టాడని, ఇలాంటి వాడు జీవితంలో ఎమ్మెల్యేగా గెలవలేడని నానా మాటలు అన్నారు. సొంత వాళ్ళతో “నన్ను, నా వ్యూ హాన్ని నమ్మండి” అని చెప్పిన పవన్.. ప్రత్యర్థులతో మాత్రం “మిమ్మల్ని పాతాళానికి తొక్కేస్తాను” అని సవాల్ చేశారు. చెప్పినట్టు గానే చేసి చూపించారు. జనసేన పార్టీని పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలిపించుకో వడమే కాకుండా.. ప్రత్యర్థి పార్టీ పునాదులు కదిలేలా చేశారు. ఎమ్మెల్యేగా గెలవలేడని విమర్శించిన వారి చేతే.. శభాష్ అనిపించుకున్నారు. ఇప్పుడు “కొణిదెల పవన్ కళ్యాణ్ అనే నేను” అంటూ రాష్ట్ర ఉప మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

ఎన్నో ఒడిదుడుకులు, ఎన్నో అవమానాలు.. అన్నింటిని తట్టుకొని నిలబడి బలమైన రాజకీయ శక్తిగా ఎదిగిన పవన్ కళ్యాణ్ పదేళ్ల రాజకీయ ప్రయాణం ఎందరికో స్ఫూర్తి. నిజాయితీ, సహనం, ఆలోచన ఉంటే ఏదైనా సాధించగలమని పవన్ నిరూపించారు.

### శ్రామికుడి చెమట నుంచి వచ్చాం...

‘ఈ తెలుగుదేశం పార్టీ శ్రామికుడి చెమటలో నుంచి వచ్చింది. కార్మికుడి కరిగిన కండరాలలో నుంచి వచ్చింది. రైతు కూలీల రక్తంలో నుంచి వచ్చింది. నిరుపేదల కన్నీటిలో నుండి.. కష్టజీవుల కంటి మంటల్లో నుంచి పుట్టింది ఈ తెలుగుదేశం.. ఆశీర్వదించండి’ అంటూ 1982 మార్చి 29న హైదరాబాద్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కేవలం పదిమంది పత్రికా విలేకరుల మధ్యన ‘తెలుగు దేశం’ పార్టీని స్థాపిస్తున్నట్లు ఎన్టీఆర్ ప్రకటించారు. తారక రాముడి అనూహ్య నిర్ణయానికి ఢిల్లీ కోటలే కదిలాయి. రాజ్యసభ సీటు ఇస్తాం అంటూ రాయబారాలు మొదలయ్యాయి. ‘లక్ష్య సాధనలో విజ్ఞులు ఎప్పుడూ ప్రలోభాలకు లొంగరు’ అనే వివేకానందుడి మాటల్ని ఒంటపట్టించుకున్న ‘అన్న’ ఎన్టీఆర్ వెనకడుగు వేయలేదు. ఓట్లేయండని జనంలోకి వచ్చారు. ఆయనకి జనం నీరాజనాలు పలికారు. చైతన్య రథం ఎక్కి ఊరూరా తిరుగుతూ.. పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారాన్ని చేపట్టి దశాబ్దాల రాజకీయ చరిత్ర ఉన్న కాంగ్రెస్‌ను మట్టికరిపించారు. ‘రైట్ పర్సన్ ఇన్ రైట్ టైమ్’ అనే మాటను అక్షరాలా నిజం చేస్తూ.. రాజకీయ శూన్యతను ముందే పసికట్టిన ఢిల్లీ నాయకుల్ని బెంబేలెత్తించి తెలుగోడి సత్తాను రుచిచూపించారు. ఆయన పిలుపు ఓ నవ్యోపదేశం అయ్యింది. ఆయన పలుకు ఓ సంచలనమై విరాజిల్లింది. ఆయన ప్రతి మాట ఓ తూటాగా.. ఆయన సందేశమే స్ఫూర్తిగా జనాల్లోకి చొచ్చుకుని వెళ్లింది. పురాణ పురుషుల పాత్రలు ధరించి కలియుగ దైవంగా ప్రతి ఇంటా ఆరాధించ బడ్డ నటుడు.. రాజకీయ నేతగానూ ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. ప్రజా జీవితంలో ఎన్టీఆర్‌అధికారం చేపట్టిన నాటి నుండి ఏదైతే చెప్పారో అదే చేసి చూపారు. తప్పుడు వాగ్దానాలు.. తప్పించుకునే ధోరణి ఆయన పాలనలో ఏనాడు దరిచేరనివ్వ లేదు. ‘పేదవాడే నా దేవుడు.. సమాజమే నా దేవాలయం’ అంటూ కాషాయి వస్త్రాలను ధరించి ప్రజాక్షేమ మనే దీక్ష పూనారు ఎన్టీఆర్. నాడు ఎన్టీఆర్ స్థాపించిన ‘తెలుగు దేశం పార్టీ’ అప్పటి నుంచి ఇప్పటి వరకూ రాష్ట్ర రాజకీయాల్లోనూ.. దేశ రాజకీయాల్లోనూ బలీయమైన శక్తిగా ఎదిగిందంటే అది ముమ్మాటికీ అన్న ఎన్టీఆర్ వేసిన పటిష్ఠ పునాదులు.. ఆయన తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలు.. అమలు చేసిన సంక్షేమ పథకాలే కారణం.



ఆంధ్రుల అన్నగా పిలిపించుకున్న నందమూరి తారక రామారావు తెలుగు దేశం పార్టీని స్థాపించి ప్రజాక్షేత్రంలోకి ప్రవేశించి చైతన్య రథం ద్వారా జైత్ర యాత్ర కొనసాగించారు. ఆ తదుపరి ఎన్నికల వాతావరణం రావడంతో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించి ముగింపు సభను శ్రీవారి పాదాల చెంత తిరుపతిలో ప్రచార యాత్ర ముగిసిన తర్వాత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శ్రీ రామయ్య దంపతులు దర్శనం చేసుకున్నారు. తమిళ ఆహార్యంతో, ఎన్నికల ప్రచారంలో ఉపయోగించిన ఖాకీ వర్ణము దుస్తులతో పోలింగ్ స్టేషన్ నందు పవిత్రమైన తన ఓటు వేశారు. అదే గెటప్?తో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారు.

### నెరవేరిన సంకల్పం పవన్?

తెలుగు ఇండస్ట్రీ నుంచి ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఏపీ ఎన్నికల్లో పోటీకి దిగారు. జనసేన పార్టీ 21 అసెంబ్లీ స్థానాలకు పోటీ పడి విజయకేతనం ఎగురవేసింది. గత ఎన్నికల్లో ఊహించని పరాభవం పవన్ కళ్యాణ్‌ను,

3వ పేజీ తరువాయి...

సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 28 జూన్ 2024

2వ పేజీ తరువాయి...

ఆయన పార్టీ శ్రేణులను భారీగానే దెబ్బతీసింది. అయితే ఈ ఐదేళ్లుగా జనసేన పార్టీని, తన కేడర్ ను పెంచుకునే ప్రయత్నం చేశాడు పవన్. గత ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ కు బహిరంగంగా వచ్చి సినిమా వాళ్ళు ఎవరు సపోర్ట్ చేయలేదు. కానీ ఈసారి మాత్రం అలా జరగలేదు.. సీన్ రివర్స్ అయింది. పైకి కనిపించని టాలీవుడ్ లో చాలా మంది సినీ పెద్దలు పవన్ కళ్యాణ్ వెంట నడిచారు. చిరంజీవి అయితే తమ్ముడి కోసం మీడియా ముందు అప్పుడప్పుడు పొలిటికల్ హాట్ కామెంట్స్ కూడా చేశాడు. మీ భవిష్యత్తు మార్చే నాయకుడిని తెలివిగా ఎంచుకోవాలి అంటూ ఆ మధ్య చిరంజీవి చేసిన కామెంట్స్ వైరల్ అయ్యాయి. ఇక విశ్వంభర సెట్లో జనసేన పార్టీకి 5 కోట్ల విరాళం నుంచి సంచలనం సృష్టించాడు చిరంజీవి. రామ్ చరణ్ కూడా బాబాయి వెనక నడిచారు. వరుణ్ తేజ్, సాయి ధరమ్ తేజ్, అల్లు అర్జున్ సైతం పవన్ కళ్యాణ్ కు సపోర్ట్ చేశారు.

**సరిగ్గా 5ఏళ్ల క్రితం సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడుతుంటే క్రమేణా పసుపు శిబిరం ఖాళీ అవుతూ వచ్చింది. 4దశాబ్దాల ఘనకీర్తి కలిగిన తెలుగుదేశం పార్టీ సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఊహించని పరిణామాన్ని ఎదుర్కొంది. నవ్యాంధ్రలో తొలి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పార్టీని కాదని ప్రజలు జగన్ అడిగిన ఒక్క ఛాన్స్ వైపు మొగ్గుచూపటంతో పసుపు శ్రేణులకు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లైంది. కేవలం 23అసెంబ్లీ 3పార్లమెంట్ స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. పార్టీ ఆవిర్భవించాక ఎన్నో గెలుపోటములు చూసిన పార్టీ ఇంతటి ఘోరమైన ఫలితాలను మునుపెన్నడూ ఎరుగదనే చెప్పాలి. అప్పటి వరకూ తెలుగుదేశం పార్టీ చుట్టూ ఉన్న నాయకులు, నేతలూ క్రమేణా తగ్గుముఖం పట్టారు. అధినేత చంద్రబాబు వయోభారాన్ని ఎత్తి చూపుతూ ఇక పార్టీ పనైపోయిందని ఫలితాల రోజు పసుపు శిబిరంలోనే కొందరు గుసగుసలాడారు. 23వ తేదీ ఫలితం తెలుగుదేశం పార్టీని 23కే పరిమితం చేసిందంటూ వైఎస్సార్సీపీ దెబ్బిపొడిచింది. 5ఏళ్లు కాలం గిర్రున తిరిగింది.**

## పదేండ్ల పోరాటం

పార్టీ పెట్టి పదేళ్లయింది అని పవన్ కళ్యాణ్ ఇటీవల ఓ కామెంట్ చేశారు. నిజమే.. జనసేన పెట్టి పదేళ్లయిది. ఈ పదేళ్లలో ఏం సాధించారు ..? అని ఆలోచిస్తే ..ఎక్కడ ప్రారంభించారో అక్కడే ఉంది. ట్విట్టర్‌లో రెండు మిలియన్ల ఫాలోయర్లు తప్ప.. గ్రౌండ్‌లో ఎదిగింది లేదు. ఎదగడానికి ప్రయత్నించిది లేదు. చివరికి జనసేనాని పవన్ కళ్యాణ్ కూడా పార్టీకి కేటాయించిన సమయం నెలకు రెండు, మూడు రోజులు మాత్రమే. పార్ట్ టైమ్ పాలిటిక్స్ చేస్తూ ప్రజలంతా తన వెంట ఉండాలని, తనను సీఎం చేయాలని పవన్ కోరారు. 2014 లో తెలుగుదేశం-బీజేపీ కూటమికి మద్దతిచ్చిన పవన్ తాను మాత్రం సీట్లు తీసుకోకుండా ఉండిపోయారు. అప్పుడే కొన్ని సీట్లు తీసుకుంటే కొంతమంది జనసేన ఎమ్మెల్యేలు ఉండేవారు. ఓ రకంగా ఆదిలోనే మొదటి తప్పు జరిగిపోయింది. తర్వాత మారలేదు. తర్వాత ఎన్నికల్లో కమ్యూనిస్టులు, బీఎస్పీతో వర్కవుట్ కాకపోవడంతో వెంటనే బీజేపీ దగ్గరకు వెళ్లిపోయారు. నిజానికి, ఓ పార్టీకి పదేళ్ల ప్రయాణం అంటే చాలా కీలకమైన దశ. ఈ ప్రయాణంలో ఎన్నో మలుపులుంటాయి. ఎత్తుపల్లాలుంటాయ్.. జ్ఞాపకాలుంటాయ్. అలాగే తమ లక్ష్యంలో ఏ మేరకు సాధించగలిగామనే సమీక్ష కూడా ఉంటుంది. కానీ పవన్ కళ్యాణ్ పదేళ్లు అయినట్లుగానే లేదు అనడంలోనూ ఎంతో కొంత మార్పు కినిపించింది.



పదేళ్ల క్రితం పార్టీ పెట్టినప్పుడు గుర్తుందా.. దారంతా... చీకటి... రోడ్డంతా గోతులు.. చేతిలో చిరుదీపం.. గుండెల నిండా ధైర్యంతో ముందడుగు వేస్తున్నా అని ప్రకటించారు. కానీ ఆ చీకటి.. గతుకులు.. గోతులలో ఎంతకా లం నడుస్తారు. ఆయన కంటే రెండేళ్లు ముందు పార్టీ పెట్టిన జగన్ మోహన్ రెడ్డి కనీవినీ ఎరుగని మెజార్టీతో ముఖ్యమంత్రి కూడా అయ్యారు. జగన్ కు వైఎస్ అనే బ్రాండ్ ఇమేజ్... కాంగ్రెస్ పార్టీ ఓట్ షేరింగ్ అనే బాకింగ్ ఉన్నాయి నిజమే.

కానీ, ఇక్కడ పవన్? తనకు తాను కూడా సొంతగా నాయకుడిగా ముద్ర వేసుకున్నారు. ఓ నాయకుడిగా పవన్ కళ్యాణ్ సామర్థ్యం, స్టామినా.. చరిష్మా మీద ఎవరికీ అనుమానం లేదు. ఆ మాట కొస్తే... రాష్ట్రంలోని నాయకులం దరి కంటే చరిష్మాటిక్ లీడర్ పవన్ కళ్యాణ్.

కొంచం క్రిటికల్‌గా చూస్తే.. పదేళ్ల తర్వాత కూడా పవన్ పార్టీ ఇంకా కన్ఫ్యూజన్‌లోనే ఉంది. అధికారం మనదే అని చెప్పుకోవాల్సిన పరిస్థితిలో "అధికారంలోకి రాకుండా అడ్డుకుంటాం.." అనే దగ్గరే ఆగిపోయింది. అప్ప టికీ ఓ పార్టీని ఆపడానికి ఇంకోపార్టీతో కలిసి వెళ్లాలా.. లేక ఇంకో పార్టీని ఆపి తానే ముందుకు రావాలా అన్న సందిగ్ధం దగ్గరే జనసేనాని ఆగిపో యారు. 2014లో ఎన్నికలకు ముందు హడావిడిగా పార్టీ ప్రకటన చేసిన పవన్ ఎన్నికల్లో పోటీ మాత్రం చేయనన్నారు. అప్పట్లో పవన్ వ్యూహం ఏంటన్నది అర్థం కాలేదు. ఓ రాజకీయ పార్టీ రాజకీయంగా ఎదగాలి అనుకు న్నప్పుడు.. కొన్నిసార్లు వ్యూహాత్మకంగా కొందరికి మద్దతు ఇవ్వాల్సి ఉంటుంది. అది రాజకీయాల్లో అనివార్యత కూడా. కానీ ఆ మద్దతు ద్వారా తాము ఏం పొందుతున్నామన్నది కూడా ముఖ్యమే. 2014 లో తెలుగుదేశం-బీజేపీ కూట మికి మద్దతిచ్చిన పవన్ తాను మాత్రం సీట్లు తీసుకోకుండా ఉండిపోయారు. ఆ తర్వాత తెలుగుదేశంతో కూడా చివరి వరకూ పవన్ కళ్యాణ్ లేరు.



ఎన్నికలకు ఏడాది ముందు అకస్మాత్తుగా స్వరం మార్చారు. తెలుగుదేశంలో అవినీతి జరిగిందని ముఖ్యమంత్రి కుమారుడు లోకేశ్ అక్రమాలకు పాల్పడు తున్నాడని.. వాళ్లూ.. వీళ్లూ చెప్పుకుంటుంటే విన్నానంటూ.. తెలుగుదేశంపై పోరాటానికి దిగారు. బీజేపీ కూడా రాష్ట్రానికి ద్రోహం చేసిందని.. హోదా ఇవ్వకుండా పాచిపోయిన లడ్లు పంచిందంటూ విరుచుకుపడ్డారు. కానీ, పవన్? ఇక్కడే ఒక అడుగు సరిగా వేశాడు. ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీలకుండా చంద్రబాబుతో జట్టు కట్టాడు. అదే వ్యూహం ఇప్పుడు ఫలించింది. సినీ తారను ఉప ముఖ్యమంత్రి పీఠంపై కూర్చుండబెట్టింది. నిజానికి, కొన్ని కన్ఫ్యూజన్ లు పక్కన పెడితే.. వ్యక్తిగతంగా పవన్ కళ్యాణ్ కు రాష్ట్రంలో క్లీన్ ఇమేజ్ ఉంది. నిజాయతీగా ఏదో ప్రయత్నం చేస్తున్నాడు అన్న భావన కొంతమందిలో ఉంది. కిందటి సారి ఓడిపోయాడు అన్న సానుభూతికి కూడా కలిసి వచ్చింది. అది ఇప్పుడు కలిసి వచ్చింది.

## రెండూ.. ఎగిసిన కెరిటాలు

తెలుగుదేశం.. జనసేన.. ఈ రెండు పార్టీలూ ఏపీలో పడి ఎగిసిన కెరటాలే, ఏపీ రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన పార్టీలు ఇందుకు తగ్గట్టుగానే ఉవ్వెత్తిన ఎగిసి పడిన యువకెరటంలా సార్వత్రిక ఎన్నికల్లో విజయదుందుభి మోగిం చాయి. ఒకటి కాదు రెండు కాదు నాలుగు దశాబ్దాల పాటు టీడీపీ.. దశాబ్దం పాటు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ వచ్చిన జనసే.. ఈ పార్టీలు 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు మునుపెన్నడూ లేని విధంగా క్లిష్టపరిస్థితుల్ని ఎదుర్కొని, వాటిని అధిగమించింది. 2019 సార్వత్రిక ఎన్నికల తర్వాత వీరి ద్దరి పని అయిపోయిందన్న సూటిపోటి మాటలు ఆనవాళ్లే లేకుండా చేస్తామన్న హెచ్చరికలు, ఫినిష్ అంటూ మరికొందరి బెదిరింపులు, భౌతిక దాడులు, అక్రమ అరెస్టులు, అధినేత చంద్రబాబు సైతం జైలుకెళ్లటం వంటి అనేక సంక్షోభాలను తట్టుకుంటూనే ప్రజామద్దతును కూడగట్టి జయకేతనం ఎగురవేసింది. అధికార పార్టీ ఎత్తుగడల్ని ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ, సవాళ్లను సమర్థంగా అధిగమిస్తూ, ఎన్ని ఇబ్బందులు తలెత్తినా పోరాట పంథానే కొనసాగించిన చంద్రబాబు తన రాజకీయ చాణిక్యంతో మరోసారి సత్తా చాటారు.

## శిబిరం ఖాళీ

సరిగ్గా 5ఏళ్ల క్రితం సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడుతుంటే క్రమేణా పసుపు శిబిరం ఖాళీ అవుతూ వచ్చింది. 4దశాబ్దాల ఘనకీర్తి కలిగిన తెలుగుదేశం పార్టీ సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఊహించని పరిణామాన్ని ఎదుర్కొంది. నవ్యాంధ్రలో తొలి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పార్టీని కాదని ప్రజలు జగన్ అడిగిన ఒక్క ఛాన్స్ వైపు మొగ్గుచూపటంతో పసుపు శ్రేణులకు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లైంది. కేవలం 23అసెంబ్లీ 3పార్లమెంట్ స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. పార్టీ ఆవిర్భవించాక ఎన్నో గెలుపోటములు చూసిన పార్టీ ఇంతటి ఘోరమైన ఫలితాలను మునుపెన్నడూ ఎరుగదనే చెప్పాలి. అప్పటి వరకూ తెలుగుదేశం పార్టీ చుట్టూ ఉన్న నాయకులు, నేతలూ క్రమేణా తగ్గుముఖం పట్టారు. అధినేత చంద్రబాబు వయోభారాన్ని ఎత్తి చూపుతూ ఇక పార్టీ పనైపోయిందని ఫలితాల రోజు పసుపు శిబిరంలోనే కొందరు గుసగుసలాడారు. 23వ తేదీ ఫలితం తెలుగుదేశం పార్టీని 23కే పరిమితం చేసిందంటూ వైఎస్సార్సీపీ దెబ్బిపొడిచింది. 5ఏళ్లు కాలం గిర్రున తిరిగింది. గెలవకపోవడం ఓటమి కాదు, మళ్లీ ప్రయత్నించక పోవడమే ఓటమి అన్నట్లుగా తెలుగుదేశం అధినేత చంద్రబాబు తన వ్యూహాలకు పదును పెట్టారు. 5ఏళ్లు సర్వశక్తులు ఒడ్డి ప్రజల పక్షాన పోరాడారు. మొత్తంగా ఈ ఎన్నికలు చంద్రబాబు వర్సెస్ జగన్ అన్నట్లుగా ప్రజలు భావించారు. 2024సార్వత్రిక ఎన్నికల్లో కూటమి తిరిగి ఘన విజయాన్ని సొంతం చేసుకునేలా కష్టపడ్డారు. 2019 ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించిన శక్తులన్నీ ఈ ఎన్నికల్లో జగన్ కి వ్యతిరేకంగా పనిచేసేలా రాజకీయ చతురత ప్రదర్శించారు. అయిదేళ్లలో జగన్ ప్రభుత్వం టీడీపీ అధినేత చంద్రబాబు సహా పార్టీ ముఖ్య నాయకులు అనేక మందిని జైల్లో పెట్టింది. పార్టీ క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తలపైనా పెట్టిన అక్రమ కేసులు, అరాచకాలకు లెక్కేలేదు. వాటన్నిటినీ ఎదుర్కొంటూ చంద్రబాబు పార్టీని ముందుకి నడిపించారు. యువగళం పేరుతో లోకేశ్ చేసిన సుదీర్ఘ పాదయాత్ర... పార్టీని యువతరానికి ప్రజలకూ మరింత చేరువ చేసేందుకు దోహదం చేసింది. రెట్టించిన ఉత్సాహంతో ఎన్నికల సమరానికి సిద్ధమైన టీడీపీతో జనసేన, బీజేపీ మళ్లీ జట్టుకట్టడంతో రాష్ట్ర రాజకీయాల్లో మరో సంచలనం ఖరారైంది.

## చివరగా...

ఏపీ రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఇద్దరు సినీ తారలు స్థాపించిన పార్టీలు మరోసారి స్వర్ణాక్షరాలతో కొత్త అధ్యయనాన్ని లిఖించుకున్నాయి. తెలుగు సినిమా ఇండస్ట్రీపై ఎన్ని సెటైర్లు, ఎంత కంపు, ఎన్ని కుల రాజకీయాలు వచ్చినా.. ఇప్పుడు ఏపీ ప్రభుత్వ పీఠంపై సినిమా ఇండస్ట్రీ తలెత్తుకున్నది. ఒక పార్టీని స్థాపించిన తారకరామారావు అధికారికంగా గోడలపై నుంచి చిరున వ్వులు చిందిస్తుంటే.. అక్కడే సంక్షేమ పథకాలు, పాలనాతీరుపై సమీక్షలు చేస్తూ మరో హీరో పవన్? కళ్యాణ్? చిరు దరహాసం చేస్తున్నారు. ఇదీ ఏపీ రాజకీయాల్లో తిరుగులేని సినిమా చరిత్ర.



- పర్వీన్ బాబీ

# విడాకులు తీసుకుంటే...!!

## రేణు దేశాయ్? ఎమోషనల్?

రేణు దేశాయ్.. నిత్యం వార్తల్లో నిలుస్తుంటారు. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను నిస్సందేహంగా తెలుపుతూ, టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారుతుంటారు రేణు. పవన్ కళ్యాణ్‌తో విడాకులు తీసుకున్న నాటి నుంచి రేణు సోషల్ మీడియా వేదికగా ఏ పోస్ట్ చేసినా వైరల్ అవుతుంది. రేణు చేసే పోస్ట్‌లకు కొందరు సానుకూలంగా స్పందిస్తే, మరికొందరు ట్రోలింగ్ చేస్తూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ నెటిజన్ చేసిన కామెంట్‌పై రేణు దేశాయ్ ఎమో షనల్ అయ్యారు. తనను దురదృష్టవంతురాలని పిలుస్తుండటం చాలా బాధగా ఉందని, అలా పిలవొద్దని చెప్పి చెప్పి అలసి పోయానని చెప్పుకొచ్చారు. తాజాగా పవన్ కళ్యాణ్ ఎన్నికల్లో విజయం సాధించిన నేపథ్యంలో ఓ నెటిజన్ రేణు దేశాయ్‌ని ఉద్దేశిస్తూ.. 'మీరు దురదృష్టవంతురాలు మేడమ్' అంటూ వ్యంగ్యంగా కామెంట్ చేశాడు. దీనికి స్పందించిన రేణు.. 'నేను ఎలా దురదృష్టవంతురాలినో చెప్పగలరా. మీ సమాధానం కోసం వేచి చూస్తున్నా'అని రిప్లై ఇచ్చారు. ఇదే విషయాన్ని నెటిజన్లతో పంచుకున్న రేణు.. 'దురదృష్టవంతురాలు అనే మాట నన్ను ఎంతగానో బాధిస్తోంది. విడాకులు తీసుకుని, నా భర్త వేరే పెళ్లి చేసుకుంటే, కొంతమంది వ్యక్తులు సంవత్సరాలుగా అలా కామెంట్ చేస్తుండటం బాధగా ఉంది. ఆ మాటలు విని విని విసిగొచ్చింది. నా అదృష్టాన్ని కేవలం ఒక వ్యక్తితో ఎందుకు ముడిపెడుతున్నారు. నా జీవితంలో ఇప్పటివరకూ నాకు దక్కిన ప్రతి విషయానికి నేను ఎంతో కృతజ్ఞత కలిగి ఉన్నా. అలాగే, నాకు లేని వాటి గురించి నేనెప్పుడూ బాధపడలేదు. విడాకులు తీసుకున్నంత మాత్రాన స్త్రీ, పురుషులు దురదృష్టవంతులు కాదని తెలుసుకుంటే చాలు. కేవలం వాళ్ల వైవాహిక జీవితం మాత్రమే ముందుకు సాగలేదు"అంటూ రాసుకొచ్చారు. ఇక ఇదే పోస్ట్ కింద కామెంట్ చేస్తూ.. మనం 2024లో ఉన్నామని,



ఒకరి అదృష్టాన్ని అతడు/ఆమె విడాకుల కారణంగానో లేదా చనిపోయిన భాగస్వామితో పోల్చి చెప్పడంతోనో ఇకనైనా ఆపండని అన్నారు. సమాజం ఇప్పటికైనా మారాలన్న రేణు.. విడాకులు తీసుకున్న వ్యక్తిని ఓ మనిషిగా చూడండని విజప్తి చేశారు. వ్యక్తులకు ప్రతిభ, శ్రమ ఆధారంగా గుర్తింపునివ్వా లని.. పాతవాటిని తవ్వుకుంటూ చేసే ఆలోచనల్ని పక్కన పెట్టి మైండ్ సెట్ మార్చుకోండి అంటూ కాస్త ఘాటుగానే స్పందించారు.



# అక్కడమ్మాయితో ఇక్కడబ్బాయి

## నెట్టింట పవన్ కల్యాణ్, సుప్రియ ఫొటో ట్రెండింగ్

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో తెలుగు సినీ నిర్మాతల సమావేశంలో ఓ ఆసక్తికరమైన దృశ్యం కనిపించింది. పవన్ కల్యాణ్ మొదటి సినిమాలో నటించిన హీరోయిన్ ఈ సమావేశంలో పాల్గొనడం విశేషం. తాజాగా ఆ చిత్రాలు బయటకు రావడంతో అభిమానుల్లో సందడి నెలకొంది. సామాజిక మాధ్యమాల్లో ఆ చిత్రాలు వైరల్?గా మారాయి. ఆమె మరెవరో కాదు యార్లగడ్డ సుప్రియ. ఈమె 1996లో వచ్చిన అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి సినిమాలో పవన్ సరసన హీరోయిన్?గా నటించారు. ఆ సినిమా ఇద్దరికీ మొదటి సినిమా అవడం విశేషం.

ఆ తరువాత సుప్రియ మరే సినిమాలో హీరోయిన్?గా నటించలేదు. ఆ తరువాత వీరు ఎక్కడా కూడా కలవలేదు. కాగా తాజాగా జరిగిన నిర్మాతల సమావేశంలో ఇరువురూ కలవడం పవర్ స్టార్ అభిమానుల్లో ఉత్సాహం రేకెత్తించింది. ఇక్కడి అబ్బాయిని కలిసిన అక్కడ అమ్మాయి అంటూ సామాజిక మాధ్యమాల్లో చర్చించుకుంటున్నారు. ఈ సమావేశంలో చర్చించుకుంటున్న చిత్రాలు రావడంతో వాటితో తమ అభిమాన తారలను చాలా కాలం తర్వాత కలవడం చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో ఆ చిత్రాలను పోస్ట్ చేస్తూ అభిమానం చాటుకుంటున్నారు.

పవన్ కల్యాణ్ అటు సినిమాల్లోనూ, ఇటు రాజకీయాల్లోనూ క్షణం తీరిక లేకుండా ఉంటున్నారు. సినిమాలలో ట్రెండ్ సెట్ చేసిన పవన్ రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. ప్రస్తుతం పవన్ చేతిలో మూడు సినిమాలు ఉన్నాయి. ఓజీ, హరిహర వీరమల్లు, ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాలు చేస్తున్నారు. రాజకీయాల్లో బిజీగా ఉండటం వల్ల ఆ సినిమాలు అలస్యం అయ్యాయి. ఇకపోతే పవన్ రాజకీయాల్లో ఉండటం వల్ల సినిమాలకు దూరమయ్యారని అభిమానుల్లో నిరాశ కూడా ఉంది. యార్లగడ్డ సుప్రియ ప్రస్తుతం నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి చిత్రంలో హీరోయిన్?గా నటించిన సుప్రియ తరువాత తెరపై కనిపించ లేదు. ప్రస్తుతం ఆమె కొన్ని చిత్రాలకు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అంతే కాకుండా ఆమె తన తాత స్వర్గీయ శ్రీ అక్కినేని నాగేశ్వరరావు స్థాపించిన అన్నపూర్ణ స్టూడియోస్?లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సుప్రియ సారధ్యంలో అన్నపూర్ణ స్టూడియో దేశంలోనే అత్యంత అధునాతన స్టూడియోలలో ఒకటిగా మారింది. సుప్రియ ఇప్పటి వరకు 17 చిత్రాలను నిర్మించారు. వీటిలో చాలా వరకు క్లాసికల్ సినిమాలుగా రూపొందాయి. సుప్రియ మంచి కంటెంట్ కలిగిన చిత్రాలను ఇందించే నిర్మాతలలో ముందుంటారు అనడానికి ఆమె నిర్మించిన చిత్రాలే ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

# బైరెడ్డి లాంటి మొగుడొస్తే బాగుంటుంది

## హాట్ కేక్ అంటూ పెళ్లిపై శ్రీ రెడ్డి క్లారిటీ!

బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డితో పెళ్లి వార్తలపై నటి శ్రీరెడ్డి క్లారిటీ ఇచ్చింది. బైరెడ్డి లాంటి మొగుడొస్తే బాగుంటుందని అన్నాను. కానీ తాను అంత హాట్ కేకును కాదని చెప్పింది. అనవసరంగా మా మీదపడి ఏడవొద్దు. మాకు పెళ్లి, రిలేషన్ ఏమీ లేదు. బైరెడ్డి జీవితాన్ని నాశనం చేయొద్దని కోరింది.

వైసీపీ యువనేత బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డితో నటి శ్రీరెడ్డికి పెళ్లి అంటూ వస్తున్న వార్తలపై శ్రీరెడ్డి క్లారిటీ ఇచ్చింది. ఏపీలో శ్రీరెడ్డి సపోర్ట్ చేసిన వైసీపీ ఘోర ఓటమి మూటగట్టుకోవడంతో కొంతమంది నెటిజన్లు ఆమెను టార్గెట్ చేస్తూ గతంలో చేసిన కామెంట్స్ పై కౌంటర్స్ వేస్తున్నారు. ఇందులో భాగంగానే ముఖ్యంగా బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి అంటే నాకు చాలా ఇష్టమని ఆమె స్వయంగా వెల్లడించిన వీడియోపై ఫన్నీ మీమ్స్ క్రియేట్ చేస్తూ ఆడేసుకుంటున్నారు. ఏకంగా బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డిని శ్రీరెడ్డి పెళ్లి చేసుకోబోతుందంటూ పెద్ద ఎత్తున ప్రచారం మొదలుపెట్టారు. ఇందులోకి మాజీ సీఎం జగన్ ను కూడా లాగుతూ చాలా వల్గర్ వీడియోలు క్రియేట్ చేస్తున్నారు. ఈ వీడియోలు, మీమ్స్ నెట్టింట హల్ చల్ చేస్తుండగా.. శ్రీరెడ్డి తనదైన స్టైల్ లో రియాక్ట్ అయింది. బైరెడ్డితో పెళ్లిపై క్లారిటీ ఇస్తూ వీడియో రిలీజ్ చేసింది.

**తెగించినోడికి తెడ్డే లింగం..** ఈ మేరకు శ్రీరెడ్డి మాట్లాడుతూ.. 'అంత ఖాళీగా ఉన్నారేంట్రా. ఏంటా మీమ్స్. మొన్నటిదాకా బీచ్ లో బట్టలూడదీసి తిరుగుతానని ఫేక్ ప్రచారాలు చేశారు. నా అఫిషియల్ పేజీలో ఆ మాటలు నేను మాట్లాడలేదు. నేను చేసిన పాత వీడియోలు, పోస్టులన్నీ అలాగే ఉన్నాయి. ప్రతి ఒక్కళ్లకు నేను హాట్ కేకులా దొరుకుతాను. అంత అందగత్తెను ఏమీ కాదు. అయినా నామీద పడి ఏడుస్తున్నారు. ఇప్పుడు బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి గురించి నా గురించి ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. అసలు ఆ అబ్బాయి నేను రిలేషన్‌షిప్‌లో ఉన్నామంటున్నారు. నేనేదో సరదాకి బైరెడ్డి బావుంటాడు.. అలాంటి మొగుడు వస్తే బాగుంటుందని అన్నాను. కానీ నిజంగా నేనెప్పుడూ బైరెడ్డిని చూడటం కానీ, అతడితో ఫోన్‌లో మాట్లాడటం వంటివి చేయలేదు. అసలు బైరెడ్డి ఎక్కడుంటాడో కూడా నాకు తెలియనే తెలియదు. నా గురించి ఎలాంటి తప్పుడు ప్రచారం చేసిన పర్లేదు. నాకేమీ భయం లేదు. నాకు పెళ్లి కాదు అనే భయం కూడా లేదు. తెగించినోడికి తెడ్డే లింగం అన్నట్లు నా జీవితంలో అయింది చాలు. ఇంకా కావాల్సిందేమీ లేదు. కానీ బైరెడ్డి ఇప్పుడిప్పుడే రాజకీయంగా ఎదుగుతున్నాడు. రాజకీయంగా అతని మంచి జీవితాన్ని నాశనం చేయకండి. అతను చిన్న పిల్లోడు. బైరెడ్డికి నాకు ఎలాంటి పెళ్లి లేదు. రిలేషన్ షిప్ కూడా లేదు. ఇలాంటి తప్పుడు ప్రచారం ఆపండి. పనిలేకపోతే పని చూసు కోండి. వృద్ధాశ్రమాల్లో సేవలు చేసుకోండి. ఉన్నవి మాత్రమే మాట్లాడండి. రాజకీయంగా తీట్టుకోవడం ఒకే. కానీ అబద్ధాలు క్రియేట్ చేయొద్దు. థాంక్స్' అంటూ చెప్పుకొచ్చింది. ఈ వీడియో వైరల్ అవుతోంది.



# ఈ వారం ఓటీటీ, థియేటర్ రిలీజ్‌లు

## ఓటీటీలో సూపర్?

**సినిమా థియేటర్లకు అసలైన కళ ఈ వారం నుంచి రానుంది. ఎందుకంటే దార్లింగ్ ప్రభాస్ నటించిన కల్కి ఈ వీక్ లోనే సిల్వర్ స్క్రీన్ పై సందడి చేయనుంది. దీంతో కొన్ని రోజుల పాటు థియేటర్లలో కల్కి హడావిడి, హంగామానే ఉండనుంది. ఈ వారం కల్కి మినహా మరే పెద్ద సినిమా రిలీజ్ కావడం లేదు. కల్కి విడుదలైంది. అన్ని థియోటర్లలో కల్కి రికార్డు బద్దలు కొడుతున్నది. ఈ సినిమా థియోటర్?లో రాగా.. ఈ వారం ఓటీటీలో కూడా సినిమాల సందడి నెలకొన్నది.**

టాలీవుడ్ లో ఒకప్పుడు హీరోగా మంచి గుర్తింపు తెచ్చుకున్న నవదీప్.. తన సెకెండ్ ఇన్నింగ్స్ లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా అగ్ర హీరోల సినిమాల్లో నటిస్తున్నాడు. రీసెంట్ గా రవితేజ 'ఈగల్' మూవీలో కనిపించిన నవదీప్.. మళ్ళీ లాంగ్ గ్యాప్ తర్వాత హీరోగా రీసెంట్ గానే 'లవ్ మౌళి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ మూవీ కోసం నవదీప్ బాగానే కష్టపడ్డాడు. టీజర్, ట్రైలర్ లో కాస్త బోల్డ్ కంటెంట్ ఉండటంతో ప్రేక్షకుల్లో కూడా కాస్త అంచనాలు పెరిగాయి. రిలీజ్ కు ముందు ప్రమోషనల్ కంటెంట్ తో మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ మూవీ జూన్ 7 న థియేటర్స్ లో విడుదల అయింది. ముఖ్యంగా యూత్ ను ఈ సినిమా బాగానే ఆకట్టుకుంది. కమర్షియల్ గా సక్సెస్ కాకపోయినా నవదీప్ ఈ సినిమాలో కనిపించిన విధానం, అతని క్యారెక్టరైజేషన్ కు ఆడియన్స్ బాగానే కనెక్ట్ అయ్యారు. రిలేషన్‌లో ఉన్న ఒక జంట రెండు సంవత్సరాలు హ్యాపీగా ఉన్న తర్వాత.. వారిద్దరి మధ్య ఎందుకు అంత ప్రేమ ఉండటం లేదు. ఎందుకు ఆ రిలేషన్ బ్రేక్ అవుతుంది అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా ఉంటుంది.

తెలుగు ఓటీటీ ప్లాట్ ఫామ్ అయిన 'ఆహా'లో జూన్ 27వ తేదీ నుంచి 'లవ్ మౌళి' మూవీ స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ 'ఆహా' సరి కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ మధ్య బోల్డ్ కంటెంట్ తో ఉండే సినిమాలకు ఓటీటీలో భారీ ఆదరణ దక్కుతుంది. 'లవ్ మౌళి' కి కూడా అలాంటి రెస్పాన్స్ వస్తుందేమో చూడాలి.

**ఓటీటీలో అమీర్ ఖాన్ కొడుకు జునైద్ ఖాన్ వివాదాస్పద చిత్రం**

బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ తనయుడు జునైద్ ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'మహారాజ్'. సిద్దార్థ్ పి మల్హోత్రా తెరకెక్కించిన ఈ చిత్రాన్ని బాలీవుడ్‌లోని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ 'యష్ రాజ్ ఫిల్మ్స్' బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మించారు. రిలీజ్ కు ముందే వివాదాస్పదంగా మారిన ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేసింది.

అయితే జూన్ 14 ఈ సినిమాను విడుదల చేయాలని మేకర్స్ ప్రకటించగా.. వివాదాల కారణంగా వాయిదా పడింది. సినిమాలో హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా సన్నివేశాలు ఉన్నాయంటు కోర్టులో కేసు వేశారు హిందు సంఘాలు. విచారణ చేపట్టిన గుజరాత్ హై కోర్టు సినిమాను విడుదల చేయకూదదంటూ నిర్మాణ సంస్థకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో సినిమా రిలీజ్ వాయిదా పడగా.. తాజాగా మూవీని రిలీజ్ చేయవచ్చని ఉత్తర్వులు జారీ చేసింది గుజరాత్ హైకోర్ట్.

ప్రస్తుతం మహరాజ చిత్రం ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫార్మ్ నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సినిమా భారతదేశంలో అత్యంత ముఖ్యమైన న్యాయ పోరాటాలలో ఒకటిగా పరిగణించబడే 1862 మహారాజ్ లిబెల్ కేసు ఆధారంగా తెరకెక్కింది. ఈ చిత్రంలో జునైద్ ఖాన్ మెయిన్ లీడ్ గా నటించగా.. ఖాన్, జైదీప్ అహ్లావత్, షాలినీ పాండే, శర్వరి తదితరులు కీలక పాత్రలు పోషించారు.

**ఓటీటీ ఆడియెన్స్ గెట్ రెడీ**

ఈ వారం స్ట్రీమింగ్‌కు 20కు పైగా సినిమాలు..ఫుల్ లిస్ట్ ఇదిగో

ఈ వారం ఓటీటీలో సుమారు 20కు పైగా సినిమాలు, సిరీస్ లు రాబోతున్నాయి. ఈ వారం అందరి దృష్టిని ఆకర్షిస్తున్న సినిమా నవ్ దీప్ నటించిన లవ్ మౌళి. బోల్డ్ మూవీ ట్యాగ్ తో థియేటర్లలో అడుగుపెట్టిన ఈ లవ్ స్టోరీ ఇప్పుడు డిజిటల్ స్ట్రీమింగ్ కు రానుంది. దీంతో పాటు ఫాహద్ ఫాజిల్ ఆవేశం (హిందీ వెర్షన్), శర్మాజీ కీ భేటీ (హిందీ) వంటి సినిమాలు ఉన్నంతలో కాస్త ఆసక్తిని కలిగిస్తున్నాయి. అయితే వారం మధ్యలో కొన్ని సినిమాలు అనూహ్యంగా స్ట్రీమింగ్ కు వచ్చే అవకాశం కూడా ఉంది. మరి జూన్ ఆఖరి వారంలో వివిధ ఓటీటీ ప్లాట్ ఫామ్స్‌లో స్ట్రీమింగ్ కానున్న సినిమాలు, సిరీస్‌లేవో ఒక లుక్కేద్దాం రండి.




**ఆహా ఓటీటీలో**

ఉయిర్ తమిళుక్కు (తమిళ్ సినిమా) %-% జూన్ 25
లవ్ మౌళి (తెలుగు సినిమా) %-% జూన్ 27

**అమెజాన్ ప్రైమ్ వీడియో**

ఐ యామ్: సెలీన్ దయాన్ (ఇంగ్లిష్ మూవీ) %-% జూన్ 25
సివిల్ వార్ (ఇంగ్లిష్ సినిమా) %-% జూన్ 28
శర్మాజీ కీ బేటీ (హిందీ చిత్రం) %-% జూన్ 28

**నెట్‌ఫ్లిక్స్**

కౌలిట్జ్ %ఆ% కౌలిట్జ్ (జర్మన్ వెబ్ సిరీస్) %-% జూన్ 25
వరస్ట్ రూమ్ మేట్ ఎవర్: సీజన్ 2 (ఇంగ్లిష్ వెబ్ సిరీస్) %-% జూన్ 26
డ్రాయింగ్ క్లోజర్ (జపనీస్ మూవీ) %-% జూన్ 27
సుపాసెల్ (ఇంగ్లిష్ వెబ్ సిరీస్) %-% జూన్ 27
ద 90'స్ షో పార్ట్ 2 (ఇంగ్లిష్ వెబ్ సిరీస్) %-% జూన్ 27
ద కార్ప్స్ వాషర్ (ఇండోనేసియన్ మూవీ) %-% జూన్ 27
ఏ ఫ్యామిలీ ఎఫైర్ (ఇంగ్లిష్ సినిమా) %-% జూన్ 28

**జీ5**

రౌతు కీ రాజ్ (హిందీ సినిమా) %-% జూన్ 28
డిస్నీ ప్లస్ హాట్‌స్టార్
ద బేర్ సీజన్ 3 (ఇంగ్లిష్ సిరీస్) %-% జూన్ 27
ఆవేశం (హిందీ డబ్బింగ్ మూవీ) %-% జూన్ 28

**ఆపిల్ ప్లస్ టీవీ**

ల్యాండ్ ఆఫ్ ఉమెన్ (ఇంగ్లిష్ సిరీస్) %-% జూన్ 26
ఫ్యాన్సీ డ్యాన్స్ (ఇంగ్లిష్ సినిమా) %-% జూన్ 28
వండ్లర్ (ఇంగ్లిష్ వెబ్ సిరీస్) %-% జూన్ 28

**సైనా ప్లే**

హిగ్యుటా (మలయాళ సినిమా) %-% జూన్ 28
ఓనింగ్ మ్యాన్ హట్టన్ (ఇంగ్లిష్ వెబ్ సిరీస్) %-% జూన్ 28
ద విర్ల్ విండ్ (కొరియన్ వెబ్ సిరీస్) %-% జూన్ 28
వామ్మో.. కల్కి

## ఓటీటీకి రూ. 375 కోట్లు..?

ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా కల్కి సినిమా గురించే చర్చ జరుగుతోంది. ప్రభాస్ హీరోగా నాగ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా విడుదల కోసం యావత్ ఇండియన్ సినిమా ఇండస్ట్రీ వేయి కళ్లతో ఎదురుచూస్తోంది. జూన్ 27వ తేదీన ప్రపంచవ్యాప్తంగా అత్యంత గ్రాండ్‌గా విడుదలయ్యేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన ట్రైలర్స్ సినిమాపై ఒక్కసారిగా అంచనాలు పెంచేశాయి. దీంతో ప్రీ బుకింగ్స్‌లో కల్కి సరికొత్త అధ్యయనం సృష్టిస్తోంది. ఇప్పటికే ఓవర్‌సీస్ మార్కెట్‌లో చరిత్ర సృష్టించిన కల్కి తాజాగా భారత్‌లోనూ కొత్త చరిత్రను తిరగరాస్తోంది. తెలంగాణ సహా కర్ణాటక, తమిళనాడులో బుకింగ్స్ ఓపెన్ అవగా%ొ% కేవలం గంటలోనే 70వేల టిక్కెట్‌లు అమ్ముడయ్యాయి. ఇక తాజాగా హిందీలో కూడా బుకింగ్స్ ఓపెన్ అయిపోయాయి. సుమారు రూ. 600 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా అవలీలగా రూ. వెయ్యి కోట్లు కలెక్ట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే థియేట్రికల్ బిజినెస్‌తో కల్కి సుమారు రూ. 394 కోట్ల బిజినెస్



చేసినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే తాజాగా కల్కి ఓటీటీ హక్కులు కూడా రికార్డు ధరలకు అమ్ముడుపోయినట్లు తెలుస్తోంది. కల్కి సినిమా సినిమా ఓటీటీ బిజినెస్ అక్షరాల రూ. 375 కోట్లు జరిగిందని తెలుస్తోంది. ఒక్క హిందీ వెర్షన్ కోసమే నెట్‌ఫ్లిక్స్ ఏకంగా రూ. 200 కోట్ల డీల్ చేసిందని సమాచారం. ఇకత తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ వెర్షన్‌లకు అమెజాన్ ప్రైమ్ సంస్థ రూ.175 కోట్లుతో కొనుగోలు చేసిందని వార్తలు వస్తున్నాయి. ఇలా ఓటీటీ హక్కులతోనే కల్కి సగం బడ్జెట్ రాబట్టినట్లు వార్తలు వస్తున్నాయి. ఇక సినిమాకు ఏమాత్రం పాజిటివ్ బజ్ వచ్చినా ఇండియన్ బాక్సాఫీస్ షేక్ కావడం ఖాయంగా కనిపిస్తోంది. మరి కల్కి ఎలాంటి రికార్డులను సృష్టిస్తుందో తెలియాలంటే మరో రెండు రోజులు వేచి చూడాల్సిందే.

# దళపతి.. 50 వసంతాలు

## 420 కోట్ల ఆస్తులు.. బ్రాండ్ న్యూ కార్లు
## దిమ్మతిరిగేలా చేస్తున్న విజయ్ ఆస్తుల లెక్కలు
## తెలుగులో సక్సెస్? సినిమాలు

**విజయ్ దళపతి..! కోలీవుడ్లో తిరుగులేని స్టార్ డమ్ అండ్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్నాడు. తొందర్లో సినిమాలు వదిలేసి రాజకీయాల్లోకి కూడా ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఇప్పటికే పార్టీ ప్రకటించేసి.. తన కమిట్ అయిన ఈసినిమాలను చకాచకా ఫినిష్ చేస్తున్నారు ఈ హీరో. అయితే న్నిన్న మొన్నటి వరకు 49వ పడిలో ఉన్నీ హీరో.. జూన్ 22తో 50 పడిలోకి అడుగుపెట్టాడు. ఈ క్రమంలోనే ఈయన ఆస్తి విలువ.. ఈ స్టార్ హీరో దగ్గర ఉన్న బ్రాండ్ న్యూ లగ్జరీ కార్లు గురించి సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తోంది.**

### 100 కోట్ల రెమ్యునరేషన్?

గతంలో ఒక్కో సినిమాకు 100 కోట్ల రెమ్యునరేషన్ తీసుకున్నారు దళపతి విజయ్ . అయితే 2019 నుండి ఆయన రేంజ్ పెరిగింది. ఇప్పుడు ఒక్కో సినిమాకు 200 కోట్లు అందుకుంటున్నాడని టాక్. చివరి సినిమాకి ఏకంగా 250 కోట్ల పారితోషకం తీసుకుంటున్నాడని కోలీవుడ్ మీడియా సర్కిళ్లలో టాక్ వినిపిస్తోంది. ఇక దళపతి విజయ్ కు సుమారు 420 కోట్ల ఆస్తులున్నాయని తెలుస్తోంది. విజయ్ కేవలం సినిమాల ద్వారానే కాకుండా పలు కంపెనీల ప్రకటనల్లో నటిస్తూ సంపాదిస్తున్నాడు. కేవలం ప్రకటనల ద్వారానే ఏటా 10 కోట్లు సంపాదిస్తున్నట్లు అంచనా. కోకాకోలా, చెన్నై సూపర్ కింగ్స్ మొదలైన వాటికి బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్నారు విజయ్. అంతేకాదు విజయ్‌కి కార్లంటే విపరీతమైన క్రేజ్. ఆయన గ్యారేజ్ లో చాలా లగ్జరీ కార్లు ఉన్నాయి. విజయ్ ఇంట్లో ఖరీదైన రోల్స్ రాయిస్ ఘోస్ట్ కారు ఉంది. అది కాకుండా 1.30 కోట్ల విలువైన ఆడి ఏ8, 75 లక్షల విలువైన బిఎమ్‌డబ్ల్యూ, 90 లక్షల విలువైన బిఎమ్‌డబ్ల్యూ ఎక్స్6, 35 లక్షల విలువైన మినీ కూపర్ వంటి లగ్జరీ కార్లు విజయ్ గ్యారేజ్ లో ఉన్నాయి.

విజయ్.. తెలుగు సినీ అభిమానులకు కూడా పాపులర్ హీరోనే. ఎందుకంటే ఈయన నటించిన అనేక సినిమాలు తెలుగులో రీమేక్ కూడా అయ్యాయి. దళపతి విజయ్  తమిళ స్టార్ హీరో. కోలీవుడ్‌లో ఈయనకు ఎంత ఫాలోయింగ్ ఉందో, తెలుగు చలన చిత్ర పరిశ్రమలో కూడా ఈయనకు అంతే ఫాలోయింగ్ ఉంది. ఈయన నటించిన తమిళ చిత్రాలు కొన్ని తెలుగులో కూడా డబ్ చేయబడి, బ్లాస్ బస్టర్స్‌గా నిలిచాయి. అదిరింది, విజిల్, స్నేహితుడు, మాస్టర్ లాంటి సినిమాలు అందుకు ఉదాహరణ.





### తెలుగులో కూడా పాపులర్ నటుడే

దీంతో విజయ్ తెలుగు సినీ అభిమానులకు కూడా పాపులర్ హీరోనే. ఎందుకంటే ఈయన నటించిన అనేక సినిమాలు తెలుగులో రీమేక్ కూడా అయ్యాయి. అలాగే తెలుగులో సూపర్ హిట్ అయిన తమ్ముడు, పోకిరి, ఒక్కడు లాంటి సినిమాలను స్వయంగా విజయ్ తమిళంలో రీమేక్ చేశారు. ప్రముఖ తమిళ చిత్ర దర్శకుడు ఎస్.ఏ.చంద్రశేఖర్ తనయుడైన విజయ్ లయోలా కాలేజీలో విజువల్ కమ్యూనికేషన్స్‌లో డిగ్రీ చేశారు. విజయ్ తల్లి శోభా చంద్రశేఖర్ ప్రముఖ గాయని మరియు కర్ణాటక శాస్త్రీయ సంగీతంలో నిష్ణాతురాలు. చిన్నప్పుడు అనేక ఆర్థిక ఇబ్బందులతో బాధపడిన విజయ్, రెండు సంవత్సరాల వయసులోనే తన సోదరిని కోల్పోవడం తనపై బాగా ప్రభావం చూపించిందని అంటారు. అప్పటి నుండీ జీవితంలో ఏదైనా సాధించాలనే తపన పెరిగిందని అంటారు. తన సోదరి పేరిట విద్యా విజయ్ ప్రొడక్షన్స్ పేరిట ఓ ఫిల్మ్ కంపెనీని కూడా ప్రారంభించారాయన.

### చిన్నప్పటి నుండీ నటనే అభిరుచి

10 ఏళ్ల వయసులోనే విజయ్ 'వెట్రి' సినిమాతో తన కెరీర్ ప్రారంభించారు. చైల్డ్ యాక్టర్‌గా ఎన్నో సినిమాలలో నటించారు. 1990 లలో మంచి రొమాంటిక్ హీరోగా విజయ్ అతివల మనసులు దోచుకున్నారు. ఆయనకంటూ ఒక ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడింది. శ్రీలంక తమిళ అమ్మాయి సంగీతను విజయ్ 1999లో వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. అబ్బాయి పేరు జేసన్ సంజయ్, అమ్మాయి పేరు దివ్య సాషా.

విజయ్ మంచి మోటివేషనల్ స్పీకర్ కూడా. నిత్యం ఏదో ఒక కార్యక్రమంలో పాల్గొంటూ, ఆయన తనను తాను బిజీగా ఉంచుకుంటూ ఉంటారు. ఎంజీఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రిసెర్చి ఇనిస్టిట్యూట్ విజయ్ సేవలను కొనియాడుతూ, డాక్టరేట్ అందించింది.

విజయ్ నటించిన మెర్సెల్, కావలన్, సర్కార్ లాంటి చిత్రాలు ఎన్నో అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలలో కూడా ప్రదర్శితమయ్యాయి. కాదళక్కు మర్యాదై, తుల్లుద మానుమ్ తుల్లుమ్, తిరుప్పాచి మొదలైన సినిమాలలో నటనకు విజయ్ ఉత్తమ నటుడిగా తమిళనాడు రాష్ట్ర పురస్కారం అందుకున్నారు. వెట్టైకారన్, తుపాకీ, పోకిరి, నంబన్, తలైవా, కత్తి లాంటి సినిమాలలో నటనకు విజయ్ స్టార్ ఇండియా పురస్కారాలను కూడా అందుకున్నారు.

### తెలుగు కూడా రీమేక్ అయ్యి.. హిట్ అయిన విజయ్ సినిమాలు ఇవే

ఖుషీ : తమిళంలో ఎస్ జె సూర్య దర్శకత్వంలో తెరకెక్కిన 'ఖుషీ' చిత్రంలో విజయ్, జ్యోతిక జంటగా నటించారు. ఇదే చిత్రం అదే పేరుతో తెలుగులో పవన్ కళ్యాణ్, భూమిక జంటగా తెరకెక్కింది. ఎస్ జె సూర్య తెలుగు వెర్షన్‌కు కూడా తానే దర్శకత్వం వహించారు. కాలేజీ బ్యాక్ డ్రాప్‌లో సాగే ప్రేమకథగా ఈ సినిమా నడుస్తుంది. రెండు భాషలలోనూ ఈ చిత్రం సూపర్ హిట్‌గా నిలిచింది.

**తిరుప్పాచి (అన్నవరం) : పేరరసు దర్శకత్వంలో తమిళంలో తెరకెక్కిన 'తిరుప్పాచి' చిత్రంలో విజయ్, త్రిష జంటగా నటించారు. ఇదే చిత్రానికి తెలుగులో పవన్ కళ్యాణ్ హీరోగా భీమనేని శ్రీనివాసరావు దర్శకత్వం వహించారు. ఆసిన్ కథానాయికగా నటించింది. సిస్టర్ సెంటిమెంట్‌తో ఈ సినిమా కథ నడుస్తుంది.**

**తుళ్లుత మనముమ్ తుళ్లుమ్ (నువ్వు వస్తావని) : ఎజిల్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో విజయ్, సిమ్రాన్ జంటగా నటించారు. తెలుగులో ఇదే సినిమాని విఆర్ ప్రతాప్ నాగార్జున హీరోగా తెరకెక్కించారు. తెలుగులో కూడా సిమ్రాన్ హీరోయిన్‌గా నటించింది. సింగర్ అవ్వాలనే ధ్యేయం గల యువకుడు ఎలా ఓ అంధురాలైన అమ్మాయికి బాసటగా నిలుస్తాడో, ఇదే క్రమంలో ఆమె అతన్ని ఎందుకు ఎలా అపార్థం చేసుకుంటుదన్న కథాంశంతో ఈ చిత్రం సాగుతుంది.**

**తిరుమలై (గౌరి) : విజయ్, జ్యోతిక ఈ చిత్రంలో తారాగణంగా నటించారు. రమణ ఈ సినిమా దర్శకుడు. తెలుగులో ఇదే చిత్రం సుమంత్, ఛార్మీ హీరో, హీరోయిన్లుగా 'గౌరి' పేరిట తెరకెక్కింది. ఓ పెద్దింటి అమ్మాయితో ప్రేమలో పడే మెకానిక్ కథ ఇది.**

**పూవే ఉనక్కాగ (శుభాకాంక్షలు) : తమిళ చిత్రం 'పూవే ఉనక్కాగ'లో విజయ్, సంగీత జంటగా నటించారు. విక్రమన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఇదే చిత్రాన్ని తెలుగులో భీమనేని శ్రీనివాసరావు జగపతిబాబు, రాశి తారాగణంగా తెరకెక్కించారు. తన ప్రియురాలి ప్రేమను గెలిపించడానికి, తన ప్రేమను త్యాగం చేసే ఓ భగ్న ప్రేమికుడి కథ ఈ 'శుభాకాంక్షలు'**

**ప్రియముదన్ (ప్రేమించే మనసు) : విన్సెంట్ సెల్వ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం లో విజయ్, కౌసల్య ప్రధాన పాత్రలలో నటించారు. ఇదే చిత్రం తెలుగులో 'ప్రేమించే మనసు' పేరుతో వడ్డే నవీన్ హీరోగా తెరకెక్కింది. ఈ చిత్రంలో హీరోది నెగిటివ్ ఛాయలున్న పాత్ర.**

**వన్స్ మోర్ (డాడీ డాడీ) : ఎస్.ఏ.చంద్రశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో విజయ్, శివాజీ గణేశన్ తండ్రీ, కొడుకులుగా నటించారు. ఇదే చిత్రం తెలుగులో 'డాడీ డాడీ' పేరుతో తెరకెక్కగా అక్కినేని నాగేశ్వరరావు, హరీష్ తండ్రి, కొడుకులుగా నటించారు. 'డాడీ డాడీ' చిత్రానికి కోడి రామకృష్ణ దర్శకత్వం వహించారు.**

**లవ్ టుడే (సుస్వాగతం) : బాలశేఖరన్ దర్శకత్వంలో తమిళంలో 'లవ్ టుడే' పేరుతో తెరకెక్కిన చిత్రంలో విజయ్, సువలక్ష్మి జంటగా నటించారు. ఇదే చిత్రాన్ని తెలుగులో 'సుస్వాగతం' పేరుతో తెరకెక్కించగా.. పవన్ కళ్యాణ్, దేవయాని నాయకా, నాయికలుగా నటించారు. ఓ అమ్మాయి ప్రేమను పొందే క్రమంలో  తండ్రిని పోగొట్టుకొని, ఆఖరికి తన ప్రేయసి కంటే లక్ష్య సాధనే ముఖ్యమని నమ్మిన ఓ యువకుడి ప్రయాణమే ఈ చిత్రకథ.**

**కత్తి (ఖైదీ నెంబర్ 150) : ఏ ఆర్ మురుగదాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో విజయ్, సమంత జంటగా నటించారు. ఇదే చిత్రం తెలుగులో మెగాస్టార్ హీరోగా తెరకెక్కగా, కాజల్ అగర్వాల్ కథానాయికగా నటించారు. తెలుగులో ఈ చిత్రానికి వివి వినాయక్ దర్శకత్వం వహించారు. భూకబ్జాలు చేస్తున్న పెత్తందార్ల ఆగడాలను తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల కన్నీళ్లను తుడవడానికి నడుం బిగించిన ఓ యువకుడి కథ ఈ చిత్రం.**

**తెలుగులో వరుసగా విడుదల అవుతున్న విజయ్ డబ్బింగ్ సినిమాలు**

**గత అయిదారు సంవత్సరాల నుండి విజయ్ సినిమాలు తెలుగులో వరుసగా విడదల అవుతున్నాయి. సచిన్, పోలీసోడు, అన్న, తుపాకీ, స్నేహితుడు, అదిరింది, విజిల్, సర్కార్, మాస్టర్ లాంటి సినిమాలు తెలుగులో కూడా ఆదరణను పొందాయి.  ప్రస్తుతం 'వారసుడు' చిత్రంతో తెలుగులో డైరెక్ట్ ఎంట్రీ ఇస్తున్నారు విజయ్.**

# ఆ సమయంలో చాలా భయపడ్డా
# రాశిఖన్నా ఇంట్రెస్టింగ్ కామెంట్స్

ఈ వారం సూర్యచిత్ర కథానాయిక



ఊహలు గుసగుసలాడే సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది అందాల తార రాశీఖన్నా. తొలి సినిమాలోనే తనదైన నటనతో ప్రేక్షకులను మెస్మరైజ్ చేసిందీ చిన్నది. క్యూట్ యాక్టింగ్‌తో ప్రేక్షకులను కట్టిపడేసింది. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకున్న రాశీఖన్నాకు అనంతరం వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. టాలీవుడ్ టాప్ యంగ్ హీరోల సరసన నటించే అవకాశం కొట్టేసింది. ఆ తర్వాత తెలుగుతో పాటు మలయాళం, హిందీ సినిమాల్లోనూ నటించి మెప్పించింది. కాగా తాజాగా ఊహలు గుసగుసలాడే సినిమా విడుదలై 10 ఏళ్లు గడిచాయి. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో రాశీఖన్నా పలు ఆసక్తికర విషయాలు పంచుకుంది. టాలీవుడ్‌లో 10 ఏళ్లు పూర్తి చేసుకోవడం ఈ బ్యూటీ ఆనందాన్ని వ్యక్తి చేసింది. తెలుగులో పదేళ్లు పూర్తి చేసుకున్నానంటే నమ్మలేకపోతున్నాని చెప్పుకొచ్చింది. తొలి సినిమా సమయంలో తనకు తెలుగు భాష రాదని, ఇక్కడి సంస్కృతి తెలియదని కానీ అభిమానులు వారి ఇంటి మనిషిలా సొంతం చేసుకున్నారని తెలిపింది.

ఇక తన ప్రతిభను నిరూపించుకోవడానికి దర్శకులు అవకాశాలు ఇస్తూనే ఉన్నారన్న బ్యూటీ.. తన ట్యాలెంట్‌ను నమ్మి తన ప్రయాణంలో భాగమైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేసింది. తొలి సినిమా చేస్తున్న సమయంలో చాలా భయపడ్డానని చెప్పుకొచ్చిన రాశీఖన్నా.. కొన్నేళ్ల తర్వాత నటిగా ఇంత కంఫర్ట్ ఇచ్చింది ఆ సినిమానే కదా అనుకున్నాని అంది. ఈ సినిమా విడుదలై 10 ఏళ్లు గడిచినా నిన్నే అన్నట్టు అనిపిస్తోందన్న రాశీఖన్నా.. ఆ సినిమాలో తన నటనకు వచ్చిన ప్రశంసల్ని ఎప్పటికీ మర్చిపోలేని, దానికి ఎప్పుడూ తన మనసులో ప్రత్యేకమైన స్థానం ఉంటుందని చెప్పుకొచ్చింది. తెలుగు ప్రేక్షకులు తనపై కురిపించిన ప్రేమ వెలకట్టలేనిదంటూ సంతోషం వ్యక్తం చేసిందీ చిన్నది.

# సూడో బుల్బార్?...
# అనుష్కకు అరుదైన వ్యాధి



సినీ పరిశ్రమలో చాలా మంది తారలు అరుదైన వ్యాధిని ఎదుర్కొంటున్నారు. ప్రముఖంగా చాలా మంది హీరోయిన్లు బయటకు తెలియని వ్యాధులతో బాధపడు తున్నారు. ఇలాంటి సమయంలో తెలుగు సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖ నటి అనుష్క శెట్టి కూడా అరుదైన వ్యాధితో బాధపడుతోంది. అనుష్క శెట్టి ఒక పాత ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, "నాకు లాఫింగ్ డిజార్డర్ ఉంది. నేను నవ్వడం ప్రారంభిస్తే, నేను 15- నుంచి 20 నిమిషాలు నవ్వుతాను. షూటింగ్ సమయంలో చాలా సార్లు, నేను నవ్వుతూ నేలపై దొర్లాను." అని చెప్పుకొచ్చారు.

నటి అనుష్క శెట్టి ఎదుర్కొంటున్న అరుదైన వ్యాధిని సూడోబుల్బార్ ఎఫెక్ట్ లేదా పీబీఏ అంటారు. సూడోబుల్బార్ ఎఫెక్ట్ ( %ాదీూ% ) లేదా ఎమోషనల్ ఇన్కంటినెన్స్ అనేది ఒక రకమైన న్యూరోలాజికల్ డిజార్డర్. ఈ వ్యాధిలో ఒకరు ఆపకుండా నవ్వడం లేదా ఏడుపు ప్రారంభిస్తారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ వ్యాధి భావోద్వేగ స్థితికి అనుగుణంగా లేదు కానీ మెదడు గాయం లేదా నరాల పరిస్థితి వల్ల ఈ వ్యాధి రావచ్చు. ఈ వ్యాధి సమయంలో ఒక వ్యక్తి నవ్వడం ప్రారంభించినప్పుడు అతన్ని ఆపడం చాలా కష్టమని నిపుణులు అంటున్నారు. సూడోబుల్బార్ ఎఫెక్ట్ను ఎమోషనల్ లాబిలిటీ అని కూడా పిలుస్తారు.

### నవ్వుతుంది

కారణాలు, లక్షణాలు గణాంకాల ప్రకారం, పార్కిన్సన్స్ వ్యాధిని ఎదుర్కొంటున్న వ్యక్తులలో 3.6-42.5% మందిని పీబీఏ ప్రభావితం చేస్తుంది. ఈ వ్యాధి సమయంలో నవ్వు అకస్మాత్తుగా ప్రారంభమవుతుంది. దానిని ఆపడం కష్టం అవుతుంది. సూడోబుల్బార్ ప్రభావానికి ఖచ్చితమైన కారణం వైద్యులకు తెలియదు, కానీ అధ్యయనాల ప్రకారం ఇది మల్టిపుల్ స్క్లెరోసిస్, అల్జీమర్స్ వ్యాధి, బ్రెయిన్ ట్యూమర్, మూర్ఛ వంటి వ్యాధులతో సహా అనేక నాడీ సంబంధిత పరిస్థితులకు కారణమవుతుంది.

### దాని చికిత్స ఏమిటి?

మీకు లాఫింగ్ డిజార్డర్ ఉంటే, నవ్వుతూ లోతైన, నెమ్మదిగా శ్వాస తీసుకోండి. ఇది నవ్వడం ఆపడంలో సహాయపడుతుంది. లేదా మీ మనసును వేరే చోటికి మళ్లించడం ద్వారా మీరు దానిని నివారించవచ్చు. ఇది కాకుండా మీరు వైద్యుడిని కూడా సంప్రదించవచ్చు. అదే సమయంలో ఔషధం తీసుకునే ముందు ఖచ్చితంగా డాక్టర్ను సంప్రదించాలి.

# కల్కి రెస్పాన్స్?

ఎన్నో అంచనాల నడుమ విడుదలైన కల్కి 2898 ఏడీ సినిమా అంచనాలకు అనుగుణంగా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. విడుదలకు ముందే మంచి బజ్‌ను సొంతం చేసుకున్న ఈ సినిమా విడుదలైన తొలి షో నుంచి మంచి టాక్‌తో దూసుకుపోతోంది. విడుదలైన అన్ని చోట్ల రికార్డు కలెక్షన్లతో దూసుకుపోతోంది. నాగ అశ్విన్ అద్భుత విజన్‌కు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. ప్రభాస్, అమితాబ్, కమల్‌హాసన్ నటన అద్భుతంగా ఉందంటూ సినిమా చూసిన వాళ్లు చెబుతున్నారు.

సామాన్య ప్రేక్షకులతో పాటు సెలబ్రిటీలు సైతం కల్కి సినిమాపై ప్రశంసలు కురిపిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు చెబుతున్నారు. ఇందులో భాగంగానే ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా స్పందించారు. సినిమాకు వస్తోన్న అద్భు తమైన రివ్యూలు వినడం చాలా సంతోషంగా ఉందన్న లోకేష్.. ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొణెలకు అభినందనలు తెలియజేశారు. తెలుగు సినిమాను గ్లోబల్ స్థాయికి తీసుకువెళ్లేందుకు కృషి చేశారని లోకేష్ రాసుకొచ్చారు.

ఇక కల్కి మూవీ విజయంపై హీరో నాని సైతం స్పందించారు. 'అంతర్జాతీయ స్థాయి చిత్రం. పురాణాలకు సైన్స్‌ను ముడిపెట్టి తీసిన మాస్ ఇండియన్ ఫిల్మ్.. తెలుగు ల్యాండ్ నుంచి చూస్తారా? అయితే 'కల్కి 2898 ఏడీ'ని చూడండి. నాగ్ అశ్విన్, ప్రభాస్ అన్న, వైజయంతీ మూవీస్‌తో పాటు చిత్రబృందం అందరికీ శుభాకాంక్షలు. ఎంతో గర్వంగా ఉంది' అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

కల్కి మూవీపై హీరో మంచు మనోజ్ పోస్ట్ చేస్తూ.. 'నలుమూలల నుంచి బ్లాక్‌బస్టర్ టాక్ వినిపిస్తోంది. టీమ్‌కు శుభాకాంక్షలు. నాగ్ అశ్విన్ విజన్‌కు హ్యాట్సాఫ్. నిర్మాత దూరదృష్టి, అంకితభావం ఈ పురాణకథకు ప్రాణం పోశాయి. భారతీయ సినీ రంగంలో 'కల్కి' ఓ మైలురాయి' అంటూ పేర్కొన్నారు.

దర్శక దిగ్గజం జక్కన్న కూడా ఈ సినిమాపై స్పందించారు. ఈ విషయమై ట్వీట్ చేస్తూ.. కల్కి 2898 ఏడీ కోసం నిర్మించిన సరికొత్త ప్రపంచం అదిరింది. ఈ సన్నివేశాలు చూస్తుంటే ఎక్కడికో వెళ్లిపోయిన ఫీలింగ్ కలిగింది. డార్లింగ్ అయితే తన టైమింగ్, ఈస్‌తో చంపేశాడు. ఇక అమితాబ్ జీ, కమల్ సార్, దీపిక..



ప్రభాస్‌కి గొప్పగా సపోర్ట్ చేశారు. ఇక చివరి 30 నిమిషాల సినిమా అయితే నన్ను మరో ప్రపంచంలోకి తీసుకెళ్లిపోయింది. ఇలాంటి సినిమా తీసేందుకు ఎంతో కృషి చేసిన నాగి సహా మొత్తం వైజయంతీ టీమ్‌కి హ్యాట్సాఫ్ అంటూ రాసుకొచ్చారు. కాగా కల్కి మూవీలో రాజమౌళి నటించిన విషయం తెలిసిందే.

# ఓటీటీలో కల్కి.. ఎప్పుడంటే..?

ప్రస్తుతం తెలుగు సినిమా ఇండస్ట్రీ తో పాటు యావత్ ఇండియన్ సినిమా ఇండస్ట్రీ దృష్టి కల్కి సినిమా పైనే ఉందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. భారీ అంచనాల నడుమ జూన్ 27వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే, కల్కికి సంబంధించిన ప్రతి వార్త ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ప్రభాస్ హీరోగా నాగ అశ్విన్ దర్శకత్వంలో దాదాపు 600 కోట్ల రూపాయల బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమాపై అంచనాలు నిజమవుతున్నాయి. అమితాబచ్చన్, కమలహాసన్ వంటి దిగ్గజ హీరోలు నటించడంతో ఈ సినిమా క్రేజ్ ఖండాంతరాలు దాటింది. అమెరికాలో ప్రీరిలీజ్ బిజినెస్ పరంగా కల్కి సరికొత్త రికార్డులు సృష్టించింది. ఓవర్సీస్ మార్కెట్లో ఇప్పటివరకు అత్యధికంగా టికెట్లు అమ్ముడుపోయిన సినిమాగా కల్కి రికార్డులు సృష్టించింది. సరికొత్త రికార్డులు తిరగ రాస్తున్న కల్కి సినిమాకు సంబంధించి ఓ తాజా వార్త ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుంది. అదే కల్కి సినిమా ఓటీటీ స్ట్రీమింగ్.

ప్రస్తుతం సినిమా విడుదలైన నెలరోజుల్లోపే ఓటీటీలో సినిమాలు రావడం సర్వసాధారణంగా మారిపోయింది. అయితే కల్కి మేకర్స్ మాత్రం ఈ సినిమాను ఓటీటీలో కచ్చితంగా 8 వారాల తర్వాతే విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ విషయమై చిత్ర యూనిట్ ఇప్పటికే ఓటీటీ సంస్థలతో ఒక ఒప్పందం చేసుకున్నట్టు తెలుస్తోంది. సినిమా ఫలితం ఎలా ఉన్నా, కచ్చితంగా 8 వారాల తర్వాతే స్ట్రీమింగ్ చేయాలని ముందస్తుగా నిర్ణయించారని టాక్. ఇదిలా ఉంటే కల్కి సినిమా హక్కులను దక్షిణాది భాషలకు గాను అమెజాన్ ప్రైమ్ దక్కించుకోగా, హిందీ భాషకు సంబంధించిన హక్కులను నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. సినిమా విజయంపై చిత్ర యూనిట్ కు ఉన్న ధీమాతోనే ఇలాంటి నిర్ణయం తీసుకుందని చర్చ సాగుతోంది.

అగ్ర కథానాయకుడు ప్రభాస్, యువ దర్శకుడు నాగ్ అశ్విన్ కలయికలో వచ్చిన విజువల్ వండర్ కల్కి 2898 ఏడీ నేడు ప్రపంచవ్యాప్తంగా రిలీజైంది. తెలుగు చలనచిత్ర చరిత్రలోనే అత్యున్నత సాంకేతిక విలువలతో తెరకెక్కిన చిత్రంగా గుర్తింపు తెచ్చుకున్న కల్కి... విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ చిత్రంలో మూడు విభిన్న ప్రపంచాలను సృష్టించిన తీరును సినిమా చూసిన ప్రతి ఒక్కరూ కొనియాడుతున్నారు. తాజాగా, అగ్రశ్రేణి దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి కూడా కల్కి 2898 ఏడీ చిత్రంపై తన స్పందన తెలియజేశారు.

"కల్కి 2898 ఏడీ చిత్రం ద్వారా మరో ప్రపంచానికి రూపం కల్పించిన తీరు ఎంతగానో ఆకట్టుకుంది. ఈ చిత్రంలోని అద్భుతమైన సెట్టింగ్ లు నన్ను వేర్వేరు కాలాలకు తీసుకెళ్లాయి. డార్లింగ్ (ప్రభాస్) తన టైమింగ్ తో, నటనా ప్రతిభతో చంపేశాడంతే! అమితాబ్ గారు, కమల్ సర్, దీపిక గొప్పగా నటించారు. ఈ సినిమాలో చివరి 30 నిమిషాల సమయం నన్ను పూర్తిగా మరో ప్రపంచంలోకి తీసుకెళ్లింది. ఇంతటి భారీ పనితనాన్ని కనబరిచే క్రమంలో అసమాన కృషి చేసిన దర్శకుడు నాగి (నాగ్ అశ్విన్), వైజయంతీ మూవీస్ బృందానికి శుభాభినందనలు" అంటూ రాజమౌళి సోషల్ మీడియాలో పేర్కొన్నారు.





# కల్కికి పైరసీ

ఓ వైపు సూపర్ హిట్ టాక్ తో రికార్డులను బద్దలు కొట్టే దిశగా దూసుకెళ్తున్న కల్కి మూవీకి బిగ్ షాక్ తగిలింది. ఈ మూవీ పైరసీకి గురైంది. సినిమా ఫుల్ కాపీ ఆన్లైన్లో దర్శనం ఇవ్వడంతో నిర్మాతలు, ప్రభాస్ ఫ్యాన్స్ షాక్ కు గురవుతున్నారు. 600 కోట్ల భారీ బడ్జెట్ తో రూపొందించిన ఈ సినిమా పైరసీకి గురవడంతో నిర్మాతలు తలలు పట్టుకుంటున్నారు. ఈ ప్రభావం సినిమా కలెక్షన్లపై పడే అవకాశం ఉందన్న ఆందోళన వారిలో వ్యక్తం అవుతోంది.




%వీశీజఱవ=బశ్రీ్ఓ% తో పాటు పలు వెబ్ సైట్లలో కల్కి మూవీ కనిపిస్తోంది. దీంతో ఇది కాస్త కల్కి నిర్మాతలకు పెద్ద తలనొప్పిగా మారింది.

గతంలోనూ పలు అగ్ర హీరోల సినిమాలకు ఈ పైరసీ దెబ్బ తప్పలేదు. హీరోలు పైరసీని ఎంకరేజ్ చేయొద్దని ఎన్నిసార్లు చెప్పినా కొందరు కావాలనే సినిమా రిలీజ్ అయిన గంటల వ్యవధిలో ఆన్ లైన్ లో లీక్ చేస్తున్నారు. కల్కి మూవీ ఆన్ లైన్ లో లీక్ అవ్వడం పట్ల అటు ప్రభాస్ ఫ్యాన్స్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సినిమాను పైరసీ చేసి ఆన్ లైన్ లో లీక్ చేసిన వారిపై మేకర్స్ కఠిన చర్యలు తీసుకోవాలని సోషల్ మీడియా వేదికగా డిమాండ్ చేస్తున్నారు. గురువారం థియేటర్స్ లో గ్రాండ్ గా రిలీజ్ అయినఈ మూవీ అన్ని చోట్లా పాజిటివ్ రెస్పాన్స్ సొంతం చేసుకుంది. ముఖ్యంగా సినిమాలో విజువల్స్, సెకండాఫ్ లో ప్రభాస్ %-% అమితాబ్ మధ్య  వచ్చే ఫైట్ సీక్వెన్స్, ఇంటర్వెల్ పార్ట్, క్లైమాక్స్ నెక్ట్స్ లెవెల్ లో ఉన్నాయని సినిమా చూసిన ఆడియన్స్ అంటున్నారు. ఇలాంటి సమయంలో పైరవీ పీడ పట్టుకుంది.



సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 28 జూన్ 2024

# ఆర్జీవీ.. జ్ఞానోదయం



వివాదం, రామ్ గోపాల్ వర్మ అనేవి రెండు పదాలు కాదు రెండూ ఒకటే అనేంతలా రామ్ గోపాల్ వర్మ వివాదాలకు కేంద్ర బిందువుగా మారాడు. ఒకానొక సమయంలో శివ లాంటి సినిమా చేసి ఇండస్ట్రీ మొత్తానికి ట్రెండ్ సెట్టర్ అయిన ఆయన పొలిటికల్ రొచ్చులో పడి ఒక పార్టీకి పని చేస్తున్నాడనే పేరు కూడా తెచ్చుకున్నాడు. తనకు జగన్ అంటే ఇష్టం అని చెబుతూ వన్ సైడెడ్ గా ఆయనకు మద్దతుగా సినిమాలు చేస్తూ వచ్చిన వర్మ ఇప్పుడు పూర్తిగా మారిపోయాను అంటున్నారు. తాను ఇక పొలిటికల్ సినిమాలు కానీ బయోపిక్స్ కానీ చేయను అని ఇప్పటికే రాంగోపాల్ వర్మ అధికారికంగా ప్రకటించారు. ఇక ఆ మధ్య టాలెంట్ హంట్ పెట్టి ఫిల్టర్ చేసిన దర్శకులను పరిచయం చేసేందుకు ఒక ప్రెస్ మీట్ ఏర్పాటు చేశాడు. ఆ ప్రెస్ మీట్ తరువాత మీడియాతో కాసేపు ముచ్చటించాడు. ఈ నేపథ్యంలోనే ఒక జర్నలిస్ట్ మీరు గతంలో చేసినట్టుగానే పొలిటికల్ సినిమాలు అలాగే బయోపిక్స్ మళ్ళీ చేస్తారా అని అడిగితే తాను ఇక వాటి జోలికి వెళ్లే ప్రసక్తే లేదని తేల్చి చెప్పాడు.

గతంలో వైఎస్ జగన్ అధికారంలో ఉన్న సమయంలో చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ లాంటి వారిని టార్గెట్ చేస్తూ సినిమాలు చేశారు. మరి ఇప్పుడు వాళ్ళు అధికారంలోకి వచ్చారు కదా. ఇప్పుడు రివర్స్ లో జగన్ ను టార్గెట్ చేస్తూ సినిమా చేసే అవకాశం ఏమైనా ఉందా అని ఒక మీడియా ప్రతినిధి ప్రశ్నిస్తే అసలు తాను ఇలాంటి సినిమాల జోలికి వెళ్ళనని ఇప్పటికే ప్రకటించానని అన్నారు. మీరు అడుగుతున్న ప్రశ్న నాకు ఎదురవుతుందని ఊహించాను అంటూ రాంగోపాల్ వర్మ తోసిపుచ్చారు. వర్మ చేసిన కామెంట్ల మీద నెటిజన్లు పలు రకాలుగా స్పందిస్తున్నారు. రాంగోపాల్ వర్మకి ఇప్పటికైనా జ్ఞానోదయం అయ్యిందని కొందరు కామెంట్ చేస్తున్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న వాళ్ళకి మద్దతుగా సినిమా చేస్తే తర్వాత వారికి అధికారం పోతే అప్పుడు అయినా ఇబ్బంది పడాల్సిందే కదా అంటూ మరికొందరు కామెంట్ చేస్తున్నారు.

# ఊరు పేరునే ఇంటి పేరుగా మార్చుకున్న డైరెక్టర్.. ఎందుకో తెలుసా?

ప్రముఖ ఫిలిం డైరెక్టర్ ప్రశాంత్ నీల్ గురించి ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేదు.. గతంలో తీసిన సినిమాలు ఒకలెక్క కేజీఎఫ్ తర్వాత అతని పేరు ఎక్కడికో వెళ్లింది.. భారీ హిట్ ను అందుకోవడంతో పాటుగా బాక్సాఫీస్ ను షేక్ చేసే కలెక్షన్స్ ను అందుకున్నాడు.. ఆ తర్వాత వచ్చిన కేజీఎఫ్ 2 భారీ కలెక్షన్స్ అందుకుంది.. ఈ సినిమా తర్వాత సలార్ సినిమాతో మరో హ్యాట్రిక్ హిట్ ను అందుకున్నాడు.. ప్రస్తుతం స్టార్ హీరోలతో భారీ ప్రాజెక్టులను తెరకెక్కిస్తున్నాడు..

ఇదిలా ఉండగా ప్రశాంత్ నీల్ అసలు పేరు ఏంటో చాలా మందికి తెలియదు.. ఏంటీ ప్రశాంత్ నీల్ కు మరో పేరు ఉందా అనే డౌట్ వస్తుంది కదా..అతని బ్యాగ్రౌండ్ గురించి ఇప్పుడు కాస్త వివరంగా తెలుసుకుందాం.. ఈయన తెలుగోడే.. రాయలసీమ బిడ్డే.. ఈయన తండ్రి దివంగత సుభాష్.. చాలా ఏళ్ల క్రితం బెంగుళూరులో సెటిల్ అయ్యారు. అప్పుడప్పుడు సత్యసాయి జిల్లా మడకశిరలోని నీలకంఠాపురంకు సుభాష్, ప్రశాంత్ నీల్ వస్తుండేవారు. నీలకంఠాపురం అనే తమ ఊరి పేరునే ఇంటి పేరుగా వారు పెట్టుకున్నారు.. సొంతూరి మీద మమకారంతో అతను నీల్ అని పెట్టుకున్నాడని సమాచారం.. అలాగే మాజీ కాంగ్రెస్ నేత రఘువీరారెడ్డికి బంధువు అవుతాడట.. ఇక ప్రశాంత్ నీల్ గ్రామానికి చాలా సార్లు వచ్చేవారని, కానీ చాలా సింపుల్‌గా ఉంటారని గ్రామస్థులు చెబుతుం టారు.. అంతేకాదు గతంలో ఆ ఊర్లో కంటి ఆసుపత్రిని పెట్టడానికి భారీ సాయాన్ని అందించినట్లు తెలుస్తుంది.. ఇక సినిమాలను చూస్తే.. సలార్ పార్ట్ 2 కూడా కన్ఫామ్ చేశారు. దీని షూటింగ్ త్వరలో స్టార్టయ్యే అవకాశం ఉంది.. ఆ తర్వాత ఎన్టీఆర్ తో సినిమా చెయ్యబోతున్నాడు..



# ఈ పజిల్‌ను ఫిల్ చేస్తే లక్ష రూపాయలిస్తా.. కల్కి కోసం ఆర్జీవీ బంపరాఫర్

దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ప్రభాస్ కల్కి ట్రైలర్ కు సంబంధించి ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టారు. కల్కి ట్రైలర్ పై క్రియేట్ చేసిన ఓ పజిల్ ను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ఫ్యాన్స్ కు బంపర్ ఆఫర్ ఇచ్చారు. ఈ పజిల్ ముందుగా పూర్తి చేసిన వారికి లక్ష రూ. బహుమతిగా ఇస్తానని తెలిపారు.

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ కల్కి '2898 . భారీ అంచనాలతో రూపొందిన ఈ చిత్రంజూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్ విడుదల చేయగా మంచి టాక్ సొంతం చేసుకుంది. ట్రైలర్ లో ఓ కొత్తలోకాన్ని ఆవిష్కరించాడు దర్శకుడు నాగ్అశ్విన్. ఫ్యాన్స్‌తో పాటు సినీ ప్రముఖులు సైతం కల్కి ట్రైలర్ కు ఫిదా అయ్యారు.

**లక్ష రూపాయలు వారికే**

అయితే దర్శకుడు రామ్ గోపాల్ వర్మ కూడా ట్రైలర్ ను ప్రశంశిస్తూ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ కూడా పెట్టిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా కల్కి ట్రైలర్ కు సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టారు వర్మ. కల్కి ట్రైలర్ పై క్రియేట్ చేసిన ఓ పజిల్ ను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ఫ్యాన్స్ కు బంపర్ ఆఫర్ ఇచ్చారు. ఈ పజిల్ ముందుగా పూర్తి చేసిన వారికి లక్ష రూ. బహుమతిగా ఇస్తానని తెలిపారు. ఇందులో కొన్ని లెటర్స్ మిస్ చేసి పజిల్ క్రియేట్ చేశాడు. దీంతో పజిల్ పూర్తి చేయడానికి నెటిజన్లు తెగ కష్టపడుతున్నారు. మరి ఆ లక్ష గెలిచే లక్కీ బాయ్ / గర్ల్ ఎవరో తెలియాలంటే వర్మ నెక్స్ట్ పోస్ట్ వరకు వెయిట్ చేయాల్సిందే.






# బిగ్? బాస్?హౌస్?లో ఫోన్లు




బిగ్?బాస్ హిందీ వెర్షన్? మొదలైంది. ఈ సీజన్?లో 16మంది కంటెస్టెంట్స్ కు మేకర్స్? మొబైల్ ఫోన్స్ ఇచ్చిన విషయం ఇప్పుడు హాట్?గా మారింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బిగ్ బాస్ ఓటీటీ%-% 3 ప్రారంభమైంది, ప్రీమియర్ నైట్ అద్భుతమైనదిగానే ఉంది. ఈ సీజన్‌కు ఝకాస్ హోస్ట్ అయిన అనిల్ కపూర్ గ్రాండ్ ఎంట్రీ ఇచ్చాడు, తన పాపులర్ పాటలపై ప్రదర్శనలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించాడు. ఈ సీజన్‌లోని 16 మంది పోటీదారులను పరిచయం చేశాడు, తర్వాత వారు ఇంటి లోపల లాక్ చేశారు. ప్రీమియర్ ఎపిసోడ్ ముగింపులో అనిల్ కపూర్ ఒక పెద్ద మార్పును ప్రకటించారు: ప్రదర్శన చరిత్రలో మొదటిసారిగా, మొబైల్ ఫోన్‌లు ఇంటి లోపలికి అనుమతించబడతా యని ప్రకటించారు. బిగ్ బాస్ ఓటీటీ 3లో పోటీదారులు ఫోన్‌లు లైవ్ ఫీడ్ సమయంలో, బిగ్ బాస్ ప్రతి కంటెస్టెంట్‌కి మొబైల్ ఫోన్ ఇవ్వడానికి కన్ఫెషన్ రూమ్‌లోకి పిలిచారు. ఫోన్ అందుకున్న మొదటి పోటీదారు లవ్ కటారియా, తర్వాత నేజీ. బిగ్ బాస్ నుండి సందేశాలను స్వీకరించడానికి, ఇతర పోటీదారులతో కమ్యూనికేట్ చేయడానికి ఈ ఫోన్‌లు ఉపయోగించబడతాయి. సమయం కూడా చూపిస్తారు.

**బహర్వాలా అకా స్పై పోటీదారు ఎవరు?** ఈ సీజన్‌లో ఆసక్తిని రేకెత్తించే ట్విస్ట్ 'బహర్‌వాలా' పోటీదారుని పరిచయం చేయడం. సనా సుల్తాన్ మొదటి బహర్వాలీ (ఇంట్-హౌస్ గూఢచారి)గా ప్రకటించబడింది, ఆమె ఫోన్ ద్వారా బయటి ప్రపంచం నుండి అన్ని నవీకరణలను అందుకుంటుంది. బిగ్ బాస్ ఆమెకు నామినేషన్ల నుండి కొంత శక్తిని మంజూరు చేసింది, అయితే ఆమె గూఢచారిగా పని చేయడం లేదని భావిస్తే, ఆమె స్థానంలో మరొక పోటీదారుని నియమించవచ్చు. ప్రతి వారం ఒక కొత్త గూఢచారి ప్రవేశపెడతారని భావిస్తున్నారు. ఈ ఉత్తేజకరమైన మార్పులు ఖచ్చితంగా బిగ్ బాస్ 3లో అభిమానులను పెంచుతున్నాయి.

# తగ్గేదేలే పుష్ప.. 40 కోట్ల నష్టమా..!

అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 భారతదేశం అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటి. అభిమానులలో ఉత్సాహం స్పష్టంగా ఉంది, కానీ అనేక ఆలస్యాలు అభిమానులను నిరాశపరిచాయి. రీసెంట్ గా ఇండిపెండెన్స్ డే రిలీజ్ కి సిద్ధమైన ఈ సినిమా మళ్లీ వెనక్కి తగ్గింది. పుష్ప" మొదటి భాగం 2021 చివరిలో విడుదలైంది, భారీ విజయాన్ని సాధించింది. ఈ విజయాన్ని గుర్తించిన చిత్ర నిర్మాతలు వెంటనే సీక్వెల్‌ను రూపొందించే పనిలో ఉన్నారు. స్క్రిప్ట్, ఇతర ప్రీ-ప్రొడక్షన్ పనులు ముందుగానే ప్రారంభమయ్యాయి. అయితే అసలు షూటింగ్ అనుకున్న సమయం కంటే ఆలస్యంగా ప్రారంభమైంది. షూటింగ్ ప్రారంభమైన తర్వాత కూడా వివిధ కారణాల వల్ల చాలా జాప్యం జరిగింది. మొదట్లో, అల్లు అర్జున్ అనారోగ్యం, కొన్ని భాగాలను రీషూట్ చేయాలని దర్శకుడు సుకుమార్ తీసుకున్న నిర్ణయం ఆలస్యానికి కారణాలుగా చెప్పారు. అయితే, ఇటీవలి జాప్యానికి ఫహద్ ఫాసిల్ కారణమని చెప్పవచ్చు. అనేక అంశాలు ఉన్నప్పటికీ, ఫహద్ లభ్యత ఒక ముఖ్యమైన సమస్య. తెలుగు 360 నుండి వచ్చిన నివేదిక ప్రకారం, ఫహద్ జనవరి, ఫిబ్రవరిలో "పుష్ప 2" కోసం సమయం కేటాయించాడు. అయితే, సుకుమార్ షూటింగ్ షెడ్యూల్‌లో మార్పులు చేయడం వల్ల ఈ తేదీలు ఉపయోగించబడలేదు, ఇది ఫహద్‌ను కలవరపెట్టింది. ఇతర ప్రాజెక్ట్‌లతో అతని బిజీ షెడ్యూల్ కారణంగా, "పుష్ప 2" కోసం కొత్త తేదీలను కనుగొనడం అతనికి సవాలుగా మారింది. అదృష్టవశాత్తూ, ఫహద్ ఇటీవల ఈ చిత్రానికి కొత్త తేదీలను కేటాయించగలిగాడు. అయితే, విడుదల డిసెంబర్ 6కి వాయిదా పడింది. అదే నివేదిక ప్రకారం, ఈ ఆలస్యం నిర్మాతలకు దాదాపు రూ. 40 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ. పుష్ప 2 కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పలు ఎదురుదెబ్బలు తగిలినప్పటికీ, అంచనాలు భారీగానే ఉన్నాయి. కొత్త విడుదల తేదీతో, ప్రతి ఒక్కరూ నిరీక్షణకు తగినట్లుగా ఉంటుందని, "పుష్ప 2" దాని ముందున్న అధిక అంచనాలకు అనుగుణంగా ఉంటుందని ఆశిస్తున్నారు.





## మహేష్ కొడుకు ఫస్ట్ స్టేజ్ పెర్ఫార్మెన్స్ గర్వంగా ఉందంటూ గౌతమ్ యాక్టింగ్ పై నమ్రత పోస్ట్





మహేష్ తనయుడు గౌతమ్ తాజాగా లండన్‌లో తన ఫస్ట్ స్టేజ్ పెర్ఫార్మెన్స్ ఇచ్చాడు. అతడిఫెర్ఫార్మెన్స్ కి అందరూ ఫిదా అయ్యారట. ఈ విషయాన్ని అతని తల్లి నమ్రత సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకుంది. గౌతమ్ ఫస్ట్ థియేటర్ స్టేజ్ పెర్ఫామెన్స్ అద్భుతంగా ఉందని పోస్ట్ లో పేర్కొంది. టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ తనయుడు గౌతమ్ ప్రస్తుతం విదేశాల్లో చదువుకుంటున్న విషయం తెలిసిందే. అయితే మహేష్ ఫ్యాన్స్ వారసుడి సినీ ఎంట్రీ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే తన తండ్రి యాక్ట్ చేసిన 'వన్.. నేనొక్కడినే' సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ గా ఆకట్టుకున్నాడు. ఇక హీరోగా ఎంట్రీ ఇవ్వడమే మిగిలింది. తాజాగా లండన్ లో గౌతమ్ తన ఫస్ట్ స్టేజ్ పెర్ఫార్మెన్స్ ఇచ్చాడు. అతడి ఫెర్ఫార్మెన్స్ కి అందరూ ఫిదా అయ్యారట. ఈ విషయాన్ని అతని తల్లి నమ్రత సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకుంది.

**అద్భుతంగా ఉంది**

గౌతమ్ లండన్‌లో ఇచ్చిన తొలి ప్రదర్శన గురించి నమ్రత అభిమానులకు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేసింది. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది." గౌతమ్ ఫస్ట్ థియేటర్ స్టేజ్ పెర్ఫామెన్స్ అద్భుతంగా ఉంది. చూసిన వారంతా ఎంజాయ్ చేశారు. చిన్నారుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు 'జాయ్ ఆఫ్ డ్రామా' నిర్వహించే సమ్మర్ ప్రోగ్రామ్ ఎంతగానో ఉపయోగపడుతుంది. స్నేహితులు, కుటుంబంతో కలిసి ఇక్కడకు రావడం సంతోషంగా ఉంది"' అని రాసుకొచ్చింది.

ఇందుకు సంబంధించి ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇక ఈ విషయం తెలిసి ఘట్టమనేని ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతూ గౌతమ్ మూవీ ఎంట్రీ కోసం ఎంతో ఈగర్‌గా వెయిట్ చేస్తున్నట్లు కామెంట్స్ చేస్తున్నారు. కాగా గౌతమ్ ఫస్ట్ స్టేజ్ పెర్ఫార్మెన్స్‌ను చూసేందుకు మహేశ్ బాబు, సితార, నమ్రతా సోదరి శిల్పా శిరోద్కర్ తదితరులు హాజరయ్యారు.















విశ్వంభర

ఫొటోలుః హర్షవర్ధన్

www.suryaa.com cinema@suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం

సూర్య చిత్ర

ENTERTAINMENT UNLIMITED



సనమ్‌శెట్టి



